STv SAMAYAM

epaper.samayamdaily.net

APTEL/2006/18267

సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267

సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ, విశేష ప్రజాదారణ పొందుతున్న 'సమయం న్యూస్' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను. ఆసక్తి, అనుభవం కలిగిన వారు సంప్రదించండి.


7036644111, 9490140565

సంపుటి: 19 | సంచిక: 350 | ఎడిటర్ : అలీ ముర్తుజా | శుక్రవారం 20 నవంబర్ 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల:రూ.5 |

తెలంగాణ నీటి హక్కులపై
రాజీ ప్రసక్తే లేదు

- సాగర్ నుంచి ఏపీ నీటి తరలింపు ప్రయత్నాలను అడ్డుకుంటాం
- కృష్ణా, గోదావరి జలాల్లో రావాల్సిన ఒక్క చుక్కనూ వదులుకోం

2





మలక్‌పేట ఇందిరమ్మ టవర్స్‌కు త్వరలో భూమి పూజ

3

- ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలి
- హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ గౌతం

ఉపాధి హామీ పనులకు పెరుగుతున్న కూలీల హాజరు

- ఒక్కరోజే ఆరు లక్షల మందికి పైగా కూలీలకు పని
- గ్రామపంచాయతీకి రోజుకు 60 మంది హాజరే లక్ష్యం
- డిసెంబర్ 1 నుంచి మేట్లకు బాధ్యతలు
- జలసిరి, గ్రామీణ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



3



పెట్టుబడుల నిర్ణయాల్లో 'ఇండియా ఫస్ట్'కు ప్రాధాన్యం: మోదీ

4

- రాబోయే 20 ఏళ్ల పెట్టుబడులకు ఇదే ప్రాతిపదిక కావాలి
- వ్యవసాయం, ఔషధ రంగాల్లో పెట్టుబడులు పెంచాలి
- దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలి
- పన్ను రాయితీల ప్రయోజనాలు ఉద్యోగులకూ అందాలి



డ్రగ్స్ మహమ్మారిపై సమరశంఖం..

3

- 'నషా ముక్త్ భారత్ యాత్ర'కు కింగ్ నాగార్జున మద్దతు..



రాబోయే ఎన్నికలకు సిద్ధమవ్వాలి


3

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు

కూకట్‌పల్లి ట్రక్ పార్కింగ్ భూముల
వేలాన్ని రద్దు చేయాలి

- భూముల అమ్మకాలపై ఉన్న శ్రద్ధ పాలనపై లేదు
- ఇప్పటికే 26 వేల ఎకరాలు విక్రయించారంటూ ఆరోపణ
- రూ.50 వేల కోట్ల భూముల అమ్మకానికి ప్రభుత్వ లక్ష్యం
- వేలం నిలిపివేయకుంటే ఆందోళన ఉధృతం
- బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత టి. హరీశ్‌రావు

2




ఓయాసిస్ ఫెర్టిలిటీ కేంద్రాల్లో అక్రమ అండాల సేకరణ

- ఒకే అనుమతితో 43 కేంద్రాల్లో ఓయాసిస్, సద్గురు కార్యకలాపాలు
- ఇతర రాష్ట్రాల మహిళలకు రూ.50 వేల వరకు ఆశ చూపి అండాల సేకరణ
- వైద్యుల పర్యవేక్షణ లేకుండానే హార్మోన్ ఇంజెక్షన్లు ఇచ్చినట్లు ఆరోపణలు
- 66 డోనర్ కేసుల్లో 19 మంది వివరాలు గల్లంతు
- ఓయాసిస్ ఎండీ దుర్గారావు సహా పలువురు పరారీ



3



ఎన్నికల సవాళ్లను ఎదుర్కొంటూ పోరాటం కొనసాగిస్తాం: రాహుల్

4

- ఎన్నికల లోపాల పేరుతో పోటీకి దూరమైతే ప్రజాస్వామ్యానికి ముప్పు
- చికాగో విశ్వవిద్యాలయ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత వ్యాఖ్యలు
- ప్రజాస్వామ్య హక్కులను మోదీ ప్రభుత్వం దెబ్బతీస్తోందని జైరాం రమేశ్ ఆరోపణ



కోటికి పైగా కుటుంబాలకు
ఇందిరమ్మ బీమా పథకం

- సిద్దిపేటలో ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- నేటినుండి జిల్లాల్లో దరఖాస్తుల స్వీకరణ
- మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం
- నమోదు సమయంలోనే నామినీ వివరాల సేకరణ

వరంగల్, నవంబర్ 19: రాష్ట్రంలోని కోటికిపైగా కుటుంబాల కోసం ఉద్దేశించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సిద్దిపేటలో గురువారం ప్రారంభించారు. ఈ పథకం కోసం అన్ని జిల్లాల్లో శుక్రవారంనుంచి దరఖాస్తు ఫారాలను స్వీకరించనున్నారు. ఇందిరమ్మ జీవిత బీమా కింద ప్రతి కుటుంబంలో సంపాదించే ఒక వ్యక్తి పేరిట బీమా నమోదు చేస్తారు. కుటుంబంలో ఒకరికి మించి సంపాదిస్తున్నా ఒకరికే నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. ఎవరిని నమోదు చేయించాలనేది కుటుంబ సభ్యులు నిర్ణయించుకోవాలి. ఆ వ్యక్తి మరణిస్తే రూ.5 లక్షల సాయాన్ని కుటుంబానికి అందిస్తారు. ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన (1967 నవంబరు 19 నుంచి

మిగతా 2వ పేజీలో..

సిద్దిపేట జిల్లాలో రూ.544.11 కోట్లతో
అభివృద్ధి పనులు

- శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన సీఎం రేవంత్

2



సాగు బాగుతోనే సుభిక్షమైన తెలంగాణ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఇందిరా గాంధీ హయాంలో వ్యవసాయాభివృద్ధిపై పుస్తకావిష్కరణ

హైదరాబాద్‌లో ఐఆర్‌సీ 85వ వార్షిక సదస్సు ప్రారంభం

- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
- రహదారుల ఆధునిక సాంకేతికతలు, భద్రతపై 19 సాంకేతిక సమావేశాలు
- తెలంగాణ రహదారుల ప్రాజెక్టులకు ఆధునిక పరిజ్ఞానంతో ప్రయోజనం
- 3,500 మందికి పైగా ప్రతినిధులు, 400 ఎగ్జిబిషన్ స్టాళ్లు

3



2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్
డాలర్ల ఆర్థిక వ్యవస్థ

- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ లక్ష్యం
- జాతీయ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతానికి పెంపు
- ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య అతిపెద్ద తయారీ కారిడార్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



3



రహదారుల మన్నికలో రాజీ పడొద్దు

- ప్రతీ ఇంజినీర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- ఇంజినీర్లకు కేంద్ర మంత్రి గడ్కరీ చురకలు



సిద్దిపేట జిల్లాలో రూ.544.11 కోట్లతో
అభివృద్ధి పనులు

సిద్దిపేట, నవంబర్ 19 :

సిద్దిపేట జిల్లా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సిద్దిపేట , దుబ్బాక నియోజకవర్గాల్లో వివిధ అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా సిద్దిపేటలో ఇందిర మ్మ విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించారు. అక్కడినుంచి బహిరంగ సభా ప్రాంగణానికి పాదయాత్రగా బయలుదేరా రు. సీఎంతోపాటు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ శ్రేణులు పాదయా త్రగా బహిరంగ సభాస్థలికి వెళ్లారు. కాగా, ఒక్కొక్క చోట రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి, జిల్లాలోని ఏడు ప్రభుత్వ పాఠ శాలల్లో రూ.15.44 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి, రూ.13.50 కోట్లతో ఆరు తహసీల్దార్ కార్యాలయ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే చిన్న కోడూరు మండలంలో రూ.7.50 కోట్లతో, దౌల్తాబాద్ మండలంలో రూ.7.80 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణానికి శంకుస్థాపన. జనగామ నియోజకవర్గంలో రూ.6.89 కోట్లతో మూడు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణా నికి సీఎం శంకుస్థాపన చేశారు.

ప్రారంభోత్సవాలు

జిల్లాలో రూ.54.67 కోట్లతో నిర్మించిన 14 విద్యుత్ సబ్ స్టేషన్లకు సీఎం రేవంత్‌రె డ్డి ప్రారంభోత్సవం చేశారు. కొమురవెల్లి మల్లన్న ఆలయంలో రూ.14.35 కోట్లతో నిర్మించిన వసతి సత్రం, రూ.12 కోట్లతో నిర్మించిన క్యూ కాంప్లెక్స్‌ను ప్రారంభించా రు. రూ.6.50 కోట్లతో నిర్మించిన 53 గ్రామ మహిళా సంఘాల భవనాలకు, రాయపోల్ మండలంలో రూ.3.87 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ భవ నానికి ప్రారంభోత్సవం చేశారు. గజ్వేల్‌లో రూ.1.59 కోట్లతో నిర్మించిన విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయానికి కూడా ప్రారంభో త్సవం చేశారు.

సాగు బాగుతోనే సుభిక్షమైన
తెలంగాణ

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
- **పలువురు ప్రముఖులకు ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారాల ప్రదానం**
- **ఇందిరా గాంధీ హయాంలో వ్యవసాయాభివృద్ధిపై పుస్తకావిష్కరణ**

హైదరాబాద్, నవంబర్ 19 :

సాగు బాగుంటేనే సుభిక్షమైన తెలంగాణ సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి ఎ.రే వంత్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించా లనేదే తమ లక్ష్యమన్నారు. వ్యవసాయ రంగంలో బహుముఖ సేవలు అందించిన ప్రముఖులకు ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో గురువారం అందజేశారు. వ్యవసాయ రంగానికి సేవలు అందించిన శాస్త్రవేత్తలు, పాత్రికేయులు, రైతులను రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఈ అవార్డులకు ఎంపిక చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డాక్టర్ ఎం. సుగుణాకర్ రెడ్డి, డాక్టర్ ఎస్.డి.శిఖామణి ((వ్యవసాయ శాస్త్రవేత్తలు), దిలీప్ రెడ్డి (పాత్రి కేయుడు), లోనావత్ శాంతాబాయి (గిరిజన రైతు), కె.లావణ్య (సేంద్రియ రైతు) ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారాలు అందుకు న్నారు. ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ వ్యవసాయభివృద్ధికి అందించిన చేయూత, ఆ కాలంలో సాగు రంగంలో చోటుచేసు కున్న అభివృద్ధిపై రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ రూపొందించిన పుస్తకాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులు కె.వి.ఎన్.రెడ్డి, ఎం.భవాని రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ నీటి హక్కులపై
రాజీ ప్రసక్తే లేదు

హైదరాబాద్/హుజూర్‌నగర్ , నవంబర్ 19:



కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ కు హక్కుగా రావాల్సిన ఒక్క చుక్క నీటిని కూడా వదులుకునే ప్రసక్తే లేదని నీటిపారు దల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర నీటి హక్కులను కాపాడేందుకు అవసరమైన ప్రతి సంస్థాగత, న్యాయ వే దికపైనా పోరాడతామని ప్రకటించారు. హుజూర్‌నగర్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ నుంచి 1.8 టీఎంసీల నీటిని తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ చేస్తు న్న ప్రయత్నాలను తెలంగాణ తీవ్రంగా వ్య తిరేకిస్తోందని తెలిపారు. ఈ ప్రతిపాదనపై కేంద్ర ప్రభుత్వానికి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు అభ్యంతరాలు తెలిపామన్నారు. తె లంగాణకు రావాల్సిన వాటాను దెబ్బతీసే ఏకపక్ష చర్యలను అడ్డుకుంటామని ఉత్తమ్ చెప్పారు. భారత వైమానిక దళంలో యుద్ధ విమాన పైలట్‌గా చైనా, పాకిస్థాన్ సరిహద్దు ల్లో విధులు నిర్వర్తించాను.. అప్పుడు దేశాన్ని కాపాడేందుకు చూపిన క్రమశిక్షణ, ధైర్యం, పట్టుదలతోనే ఇప్పుడు తెలంగాణ ప్రయోజ నాలను కాపాడేందుకు పనిచేస్తాను.. కృష్ణా నీళ్లైనా, గోదావరి నీళ్లైనా మన హక్కులో ఒక్క చుక్కను కూడా వదులుకోం' అని ఉత్తమ్ అన్నారు. రాష్ట్ర నీటి హక్కుల పరిరక్షణ రైతుల సాగునీరు, ప్రజల తాగునీరు, లక్ష లాది కుటుంబాల జీవనోపాధితో ముడిపడి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నీటి వినియోగాన్ని మెరుగుపరచ డంతో సాగు విస్తీర్ణం, వరి ఉత్పత్తి, ధాన్యం సేకరణ పెరిగాయని చెప్పారు. దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి చేసే రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్ణయాలు, పనుల తీరుకు కాళే శ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల సమస్యలే నిదర్శనమని ఉత్తమ్ విమర్శించారు. వారసత్వంగా వచ్చిన సమ స్యలను సరిదిద్ది, సాగునీటి మౌలిక వసతుల ను పరిరక్షించి, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగిస్తామని తెలిపారు. వాతావరణ పరిస్థితులు, రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి అవసరాల కోసం నీటి సంరక్షణపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర నీటి హక్కుల కోసం వెనుకడుగు వేయదని ఉత్తమ్ స్పష్టం చేశారు.

సిద్దిపేటలో కుటుంబ రాజకీయాలు

- **రెండోసారి, మూడోస్సారి ఇందిరమ్మ రాజ్యమే**
- **కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంత్రి పదవి ఇచ్చే బాధ్యత నాది**
- **సిద్దిపేట బహిరంగ సభలో కేసీఆర్, హరీష్, కేటీఆర్, సంతోష్ రావులపై తీవ్ర విమర్శలు**
- **అన్ని అంశాలపై అసెంబ్లీలో చర్చకు రావాలి**
- **సిద్దిపేట మెడికల్ కాలేజీకి అనంతుల మదన్ మోహన్ పేరు**

సిద్దిపేట, నవంబర్ 19:

మామ పోతే అల్లుడు.. అల్లుడు పోతే బామ్మర్ది అన్నట్లుగా సిద్దిపేటలో కుటుంబ రాజకీయాలు సాగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. సిద్దిపేటలో కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంత్రి పదవి ఇచ్చే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో గురువారం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. సోలిపేట రామలింగారెడ్డి, చెరుకు ముత్యంరెడ్డి, పాపారావు, లక్ష్మణ్ వంటి ఉద్యమకారులు, నేతలు అప్పులు, ఆర్థిక ఇబ్బం దులు, ప్రాణాల కోల్పోతే కేసీఆర్ కుటుంబానికి, కేటీఆర్ మామకు, హరీష్ బామ్మర్ది సుమన్ రావుకు వేల కోట్ల ఆస్తులు, ఫామ్‌హౌసులు ఎలా వచ్చాయని నిలదీశారు. గత పాలనలో శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మకు అన్యాయం జరిగిందని, తమ ప్రజా ప్రభుత్వంలో శంకరమ్మకు, అలాగే చాకలి ఐలమ్మ మనవరాలికి మహిళా కమిషన్ సభ్యులుగా అవకాశం కల్పించామని తెలిపారు.

సాగునీటి ప్రాజెక్టులు..

అసెంబ్లీ చర్చకు సవాల్

2014లో సాగునీటి శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావుకు రెండోసారి అధికారంలోకి వచ్చాక అదే పదవి ఎందుకు ఇవ్వలేదని సీఎం ప్రశ్నించారు. హరీష్ తీరు వల్లే కాళేశ్వరం ప్రాజె క్టు వైఫల్యం చెందిందని, పాలమూరు ప్రాజెక్టుల ను పూర్తి చేయకుండా అన్యాయం చేశారని ఆరో పించారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు విషయం లోనూ గత పాలకుల వైఖరిని తప్పుబడుతూ అన్ని అంశాలపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఏ మొఖం పెట్టుకుని ఇవాళ బజారులో తిరుగుతున్నావ్ హరీష్ అంటూ నిలదీశారు. కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, సంతోష్ రావులను పంచభూతాలను చెరబట్టిన దుష్ట చతుష్టయంగా అభివర్ణించారు. ఆస్తి కోసం సొంత చెల్లిని ఇంట్లోంచి గెంటేసిన ఒకాయన రాష్ట్రంలో ఆడబిడ్డలను చూస్తారట అని ఎద్దేవా చేశారు. బతుకమ్మ చీరల పంపిణీలోనూ కమీ షన్లు తీసుకున్నారని, తాము కోటి మంది ఆడబి డ్డలకు కోటి చీరలు పంపిణీ చేశామని చెప్పారు.

2029, 2034 వరకు ఇందిరమ్మ రాజ్యమే

పాపాల భైరవుడు రావాలంట.. ప్రజా పాలన పోవాలట.. మళ్లీ వచ్చి తెలంగాణను ఉన్నకాడికి ఊడ్చుకోవాలని చూస్తున్నారు అని బీఆర్ ఎస్‌పై సీఎం నిప్పులు చెరిగారు. సాగునీటి ముసుగులో మీ మొసలి కన్నీళ్లు ప్రజలకు తెలుసునన్నారు. తాను ఈ తెలంగాణ బిడ్డను.. ఈ గడ్డపైనే పుట్టా.. ఈ మట్టిలోనే కలుస్తా.. తనను ఆశీర్వదించిన తెలంగాణ నేలకు అన్యాయం చేస్తానా అని ప్రశ్నించారు. ఈ దుర్మార్గులు.. నీచులు తనను శంకించేలా ఆటలాడుతున్నారన్నారు. బీఆర్ఎ స్‌కు భవిష్యత్తు లేదని, 2029లో రెండోసారి, 2034 వరకు తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యమే కొనసాగుతుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 1983 నుంచి 2023 వరకు వివిధ ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను తాము ఆపలేదని, వాటిని కొనసాగిస్తూనే కొత్త సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రైతులకు ₹2 లక్షల రుణమాఫీ, రేషన్ కార్డుల మంజూరు, సన్న బియ్యం పంపిణీ, మూ డేళ్లలో 8 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు (2 లక్షల ఇళ్లు పూర్తి), రైతు భరోసాకు రూ.36,000 కోట్లు, వ్యవసాయ రంగానికి రూ.1.78 లక్షల కోట్ల కేటాయింపు, సన్న వడ్లకు బోనస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 75,000 ప్రభుత్వ ఉద్యోగా లు కల్పించామని వివరించారు. రాష్ట్ర ప్రజలు బానిసత్వం కోరుకుంటున్నారా లేక ప్రజా పాలన కోరుకుంటున్నారా అనేది ఆలోచించుకోవాలని పిలుపునిచ్చారు.





సిద్దిపేట మెడికల్ కాలేజీకి అనంతుల పేరు

సిద్దిపేట గడ్డపై తెలంగాణ ఉద్యమంలో క్రియాశీ లక పాత్ర పోషించిన అనంతుల మదన్ మోహన్ సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 1983లో కేసీఆర్‌పై విజయం సాధించి ఈ ప్రాంతంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఘనత అనంతుల మదన్ మోహన్‌దేనని కొనియాడారు. అయితే ఆయన పేరును చరిత్ర పుటల్లోంచి చెరిపేయ డానికి కేసీఆర్, హరీష్ రావు కుట్రలు పన్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సిద్దిపేట మెడికల్ కాలేజీకి అనంతుల మదన్ మోహన్ పేరు పెట్టా లని మంత్రి దామోదర్ రాజనర్సింహను ఆదేశిం చారు. కేసీఆర్‌కు తొలిసారి రాజకీయ అవకాశం ఇచ్చింది మదన్ మోహనేనని, అవకాశం ఇచ్చిన వ్యక్తిపైనే పోటీ చేయడం నమ్మకద్రోహమని విమర్శించారు. ఎన్టీఆర్, చంద్రబాబులకు వె న్నుపోటు పొడిచి కొత్త రాజకీయ దుకాణం పె ట్టుకున్నారని, 2004లో వార్డు మెంబర్ కూడా కాని హరీష్ రావు వైఎస్సార్ చొరవతో ఎదిగి ఆ తర్వాత కాంగ్రెస్‌పై కుట్రలు మొదలుపెట్టారని ఆరోపించారు. మీరు ఎన్ని బహురూపు వేషాలు వేసినా ప్రజలు నమ్మరన్నారు.



కూకట్‌పల్లి ట్రక్ పార్కింగ్ భూముల వేలాన్ని రద్దు చేయాలి

హైదరాబాద్, నవంబర్ 19:

ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విక్రయా నికి పెడుతోందని బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత టి. హరీశ్‌రావు విమర్శించారు. భూముల అమ్మకా లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చూపుతున్న శ్రద్ధ పాలనపై లేదని మండిపడ్డారు. కూకట్‌పల్లి ట్రక్ పార్కింగ్ స్థలం వేలాన్ని వ్యతిరేకిస్తూ వామపక్షా లు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వ హించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.

ట్రక్ పార్కింగ్ కోసం ప్రత్యేకంగా సేకరించిన ఈ భూమిని ఇతర అవసరాలకు వినియోగించడం చట్టవిరుద్ధమని అన్నారు. భూ సేకరణ చట్టం ప్రకారం నిర్దేశిత ప్రయోజనం నెరవేరకపోతే తిరిగి రైతులకు అప్పగించాల్సి ఉంటుందని పే ర్కొన్నారు. హెచ్‌సీయూ, ఉర్దూ యూనివర్సిటీ, అసైన్డ్ భూములను కూడా ప్రభుత్వం విక్రయా నికి పెడుతోందని ఆరోపించారు.

ఇప్పటికే 26 వేల ఎకరాల భూమిని విక్రయిం చారని, మరో 20 వేల ఎకరాలను తనఖా పెట్టి రూ.20 వేల కోట్ల రుణం పొందారని హరీ శ్‌రావు ఆరోపించారు. మధ్యవర్తులకు వందల కోట్ల రూపాయల కమీషన్లు చెల్లిస్తున్నారని విమర్శించారు. మియాపూర్, మామిడిపల్లిలో 400 ఎకరాల చొప్పున విక్రయించేందుకు సిద్ధమవుతున్నారని, ఈ ఏడాది రూ.50 వేల కోట్ల విలువైన భూముల అమ్మకాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. కాప్రా, అమీన్‌పూర్, బాచుపల్లిలో చిన్న స్థలాలను కూడా వదలడం లేదని, వాటితో పాఠశాలలు, పార్కులు, ఆసుప త్రులు నిర్మించవచ్చని సూచించారు. కూకట్‌పల్లి ట్రక్ పార్కింగ్ స్థలంలో రోజుకు వెయ్యి కంటైనర్ల కార్యకలాపాలు జరుగుతాయని, వేలం వల్ల కా ర్మికుల ఉపాధి, కంటైనర్ కార్పొరేషన్ నిర్వహ ణపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు ఈ భూమి ఎంతో కీలకమని చెప్పారు. ప్రభుత్వ భూములు, ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయించవద్దన్న రాహుల్‌గాంధీ సూచనలను కూడా రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శించారు.ట్రక్ పార్కింగ్ భూముల వేలాన్ని తక్షణమే రద్దు చేయాలని అఖిలపక్షం తరఫున డిమాండ్ చేశారు.లేకుంటే ఈ నెల 22, 23 తేదీల్లో జరిగే నిరాహార దీక్షల్లో బీఆర్ఎస్ పాల్గొంటుందని, 25న హెచ్ఎండీఏ ముట్టడి లోనూ భాగస్వామి అవుతుందని హెచ్చరించా రు. సీపీఐ, సీపీఎం సహా వామపక్షాలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. సమావే శంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, ఎమ్మె ల్యేలు మాధవరం కృష్ణారావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఇతర పార్టీల నేతలు పాల్గొన్నారు.

కోటికి పైగా కుటుంబాలకు
ఇందిరమ్మ బీమా పథకం

మొదటిపేజీ తరువాయి

2008 నవంబరు 18 మధ్య జన్మించిన వారు) సంపాదించే వ్యక్తులలో ఒకరిని నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జనన ధ్రువీకరణకు ఆధార్ కార్డులోని తేదీని పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియ ఈ నెల 19 నుంచి డిసెంబరు 18 లోపు పూర్తి చేయాలని నిర్దేశించింది. నమోదు పూర్తయిన తర్వాత బీమా పొందిన వ్యక్తి ఆ కాలంలో గరిష్ఠ వయోపరిమితి ని దాటినా కనీసం ఒక సంవత్సరంపాటు పూర్తి బీమా కవరేజీ పొందుతారని పేర్కొంది.

నమోదు ప్రక్రియ ఇలా..

అర్హత కలిగిన ప్రతి కుటుంబం సులభంగా పథకంలో చేరేలా సహాయక నమోదు శిబిరాలు నిర్వహించాలి. శిబిరాల నిర్వహణకు రెండు రోజుల ముందు నుంచే గ్రామాలు, వార్డుల్లో దండోరా వేయించడంతోపాటు ప్రసార మాధ్య మాల ద్వారా ప్రచారం చేయించాలి. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, నగరాలు/పట్టణాల్లో వార్డు అధికారి శిబిరం ఇన్‌చార్జిలుగా వ్యవ హరిస్తారు. ఆయనతోపాటు ఒక హెల్ప్ డెస్క్ ఇన్‌చార్జి కూడా ఉంటారు. పౌరసరఫరాల శాఖ వద్ద ఉన్న ఆహారభద్రత కార్డుల డేటా ఆధారంగా నిర్ణీత నమూనాలో వ్యక్తుల వివరాల నమోదు జరగాలి. ఆ డేటాలో పేర్లు నమోదు కాని, రేషన్ కార్డు లేని వారి కోసం విడిగా మరో దరఖాస్తు



ఫారం ఇస్తారు. అందులో బీమా పొందే సభ్యుని వివరాలు, ఆధార్ ఆధారిత జనన తేదీ, కుటుంబ వివరాలు, నామినీ వివరాలను నమోదు చేయాలి. దరఖాస్తు ఫారం సంఖ్యగా రేషన్ కార్డు సంఖ్యను ఉపయోగించాలి. రేషన్ కార్డు లేని కు టుంబాలకు ప్రత్యేక కోడ్ కేటాయించాలి. ఇతర జిల్లాకు చెందిన రేషన్ దరఖాస్తు ఫారం సంఖ్యగా రేషన్ కార్డు సంఖ్యను ఉపయోగించాలి. రేషన్ కార్డు లేని కుటుంబాలకు ప్రత్యేక కోడ్ కేటా యించాలి. ఇతర జిల్లాకు చెందిన రేషన్ కార్డు కలిగిన కుటుంబాలు కూడా సమీప శిబిరంలో నమోదు చేసుకోవచ్చు. ఒకరి కంటే ఎక్కువమం ది నామినీలు ఉన్నప్పుడు వారికి రూ.5 లక్షల్లో క్లెయిమ్ వాటాలు ఎలా పర్తిస్తాయో నమోదు సమయంలో అధికారులు స్పష్టంగా వివరించా లి. రాష్ట్ర స్థాయిలో హెల్ప్ డెస్క్, జిల్లాల్లో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలి అని ప్రభుత్వం మార్గద ర్శకాల్లో పేర్కొంది.

కోటికి పైగా కుటుంబాలకు లబ్ధి

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో రా ష్ట్రంలోని సుమారు 1,12,36,849 కుటుంబాల కు లబ్ధి చేకూరనుంది. రాష్ట్ర ప్రభుత్వం 2024లో చేసిన సమగ్ర ఇంటింటి సర్వే ఆధారంగా జిల్లాల వారీగా కుటుంబాల సంఖ్య ఇలా ఉంది.

ఆదిలాబాద్	2,26,579
కుమురం భీం ఆసిఫాబాద్	1,64,349
మంచిర్యాల	2,57,357
నిర్మల్	2,50,035
నిజామాబాద్	4,96,999
జగిత్యాల	3,44,091
పెద్దపల్లి	2,48,088
జయశంకర్ భూపాలపల్లి	1,40,101
భద్రాద్రి కొత్తగూడెం	3,44,248
మహబూబాబాద్	2,69,726
వరంగల్	2,78,769
హనుమకొండ	2,68,229
కరీంనగర్	3,37,924
రాజన్న సిరిసిల్ల	1,92,405
కామారెడ్డి	3,11,922
సంగారెడ్డి	4,19,277
మెదక్	2,30,275
సిద్దిపేట	3,31,771
జనగాం	1,77,197
యాదాద్రి భువనగిరి	2,60,881
మేడ్చల్ మల్కాజ్‌గిరి	3,12,275
గ్రేటర్ హైదరాబాద్	20,24,784
రంగారెడ్డి	5,63,266
వికారాబాద్	2,91,108
మహబూబ్‌నగర్	2,52,210
జోగులాంబ గద్వాల్	1,76,114
వనపర్తి	1,59,019
నాగర్‌కర్నూల్	2,57,344
నల్గొండ	5,11,925
సూర్యాపేట	3,71,729
ఖమ్మం	5,05,984
ములుగు	99,641
నారాయణపేట	1,61,227



హైదరాబాద్‌లో ఐఆర్‌సీ 85వ వార్షిక సదస్సు ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 19:

ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) 85వ వార్షిక సదస్సు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో గురువారం ప్రారంభమైంది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.

ఈ సదస్సులో కృత్రిమ మేధ, డిజిటల్ సాంకేతికతలు, పర్యావరణహిత నిర్మాణాలు, ఎలక్ట్రిక్ మొబిలిటీ, రోడ్డు భద్రత, టన్నెల్స్ వంటి అంశాలపై 19 సాంకేతిక సమావేశాలు నిర్వహిస్తున్నారు. పాదచారుల హక్కులు, ఫుట్‌పాత్‌లు, సురక్షిత రోడ్డు దాటే సదుపాయాలపై ప్రత్యేక చర్చలు జరగనున్నాయి. దేశవిదేశాలకు చెందిన 3,500 మందికి పైగా నిపుణులు, ఇంజనీర్లు, పరిశోధకులు పాల్గొంటున్నారు. సుమారు 400 స్టాళ్లలో ఆధునిక రహదారి నిర్మాణ పరికరాలు, సాంకేతికతలను ప్రదర్శిస్తున్నారు.

ఈ సదస్సు ద్వారా తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్యూచర్ సిటీ-మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవే వంటి ప్రాజెక్టులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రానుంది. గ్రామీణ రహదారుల నిర్మాణంలోనూ కొత్త పద్ధతులు ఉపయోగపడనున్నాయి. రాష్ట్రంలో రోడ్లు, వంతెనల కోసం 2026-27 బడ్జెట్‌లో రూ.5,677 కోట్లు కేటాయించారు.

సదస్సును హైదరాబాద్‌కు తీసుకురావడంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. తెలంగాణ రహదారుల అభివృద్ధి ప్రణాళికలను జాతీయ వేదికపై పరిచయం చేయడంతోపాటు, పాదచారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు. విజన్-2047 లక్ష్యాలకు అనుగుణంగా ఆధునిక ప్రమాణాలతో రహదారుల అభివృద్ధి చేపట్టడమే లక్ష్యంగా ఈ సదస్సు ఉపయోగపడనుంది.

కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్‌రావు, పలువురు ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, ఐఆర్‌సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రహదారుల మన్నికలో రాజీ పడొద్దు

హైదరాబాద్, నవంబర్ 19:

రహదారుల నిర్మాణాల్లో నాణ్యత, భద్రత, మన్నిక విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని ఇంజినీర్లను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కోరారు. కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లు, ఇంజనీర్లు పూర్తి బాధ్యత తీసుకుని సంపూర్ణంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సమావేశాన్ని నితిన్ గడ్కరీ జ్యోతిప్రజ్వలన చేసి గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారుల నిర్మాణంలో చాలా రికార్డులు సాధించామని తెలిపారు. హైవేల నిర్మాణంలో ఇంజినీర్లు కీలకంగా వ్యవహరించారని కొనియాడారు. రోడ్ కనెక్టివిటీలో ప్రపంచంలోనే భారత్ నంబర్ వన్‌గా ఉందని చెప్పారు. మౌలిక వసతుల కల్పనలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో నాణ్యత పాటిస్తున్నట్లు తెలిపారు. రోడ్లు మంచిగా ఉంటే భారీగా పెట్టుబడులు వస్తాయని వివరించారు.

కాగా, దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి.. ఈ మాటలు చెప్పడం కొంచెం ఇబ్బందిగా ఉన్నా చెప్పక తప్పని పరిస్థితి.. ఏటా రోడ్డు ప్రమాదాల్లో లక్షల మంది చనిపోతున్నారు.. వారిలో ఎక్కువమంది యువకులే ఉంటున్నారు.. ఇకపై రోడ్లపై బ్లాక్ స్పాట్స్ కనిపించకూడదు. బ్లాక్‌స్పాట్ ఉండకుండా చూడాల్సిన బాధ్యత ఇంజినీర్లదే అని గడ్కరీ స్పష్టం చేశారు. ఫ్లై ఓవర్ నిర్మించాల్సిన చోట నిర్మించం, అండర్‌పాస్ ఇవ్వాల్సినచోట ఇవ్వం, జంక్షన్ల గురించి పట్టించుకోం అని ఇంజినీర్లకు చురకలంటించారు. ఆ ప్రమాదాలకు మనమే బాధ్యులమని స్పష్టం చేశారు. దీనిపై మీలో కచ్చితంగా బాధ్యతాయుతమైన ధోరణి రావాలని అన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఐఆర్‌సీలోని ప్రతి ఇంజనీర్ నిబద్ధత, బాధ్యత, సహకారం తనకు కావాలని తెలిపారు. తెలంగాణ కోసం తన వంతుగా మీకు ఎంత సహాయం చేయగలనో అంత వరకు చేస్తానని రేవంత్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా గడ్కరీ భరోసా ఇచ్చారు.

మలక్‌పేట ఇందిరమ్మ టవర్స్‌కు త్వరలో భూమి పూజ

హైదరాబాద్, నవంబర్ 19 :

మలక్‌పేట నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి త్వరలోనే భూమి పూజ నిర్వహించనున్నట్లు హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వి.పి.గౌతం తెలిపారు. నిర్మాణ పనులను పూర్తి పారదర్శకతతో, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి ఏడాదిలోగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. మలక్‌పేట, నాగోలు బండ్ల గూడ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణ ప్రదేశాలను గురువారం ఆయన సందర్శించి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మలక్‌పేటలో మొత్తం 15 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా అందులో పైలట్ ప్రాజెక్టుగా 2.5 ఎకరాల విస్తీర్ణంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా త్వరలోనే భూమి పూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో నిర్మాణ పనులపై ఆయన సమీక్షించారు. ప్రాజెక్టు నిర్దేశిత గడువు ఏడాది మాత్రమే ఉన్నందున ఎలాంటి జాప్యం జరగకుండా పనులను నిరంతరాయంగా కొనసాగించాలని స్పష్టం చేశారు. పాత భవనాల కూల్చివేత పనులను వేగవంతం చేసి తదుపరి నిర్మాణ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. నిర్మాణంలో ప్రతి దశలోనూ నాణ్యతను కచ్చితంగా పాటించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇళ్లు పొందిన లబ్ధిదారులు కూడా నెలకోసారి నిర్మాణ ప్రదేశాలను సందర్శించి తమ ఇళ్ల నిర్మాణ పురోగతిని ప్రత్యక్షంగా తెలుసుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న సివిల్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం నాగోలు బండ్లగూడలో జరుగుతున్న టవర్స్ పనులను కూడా పరిశీలించారు. అక్కడ చేపడుతున్న సిమెంట్ కాంక్రీట్ పనుల నాణ్యతను పరిశీలిస్తూ నిర్దేశించిన కాలపరిమితిలోగా నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్లకు గౌతం సూచించారు. ఆయన వెంట హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీర్ జి.వి రమణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాబూరావు తదితరులు ఉన్నారు.



ఉపాధి హామీ పనులకు పెరుగుతున్న కూలీల హాజరు

హైదరాబాద్, నవంబర్ 19:

రాష్ట్రంలో ఉపాధి హామీ పనులకు కూలీల హాజరు పెరుగుతోందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఈ నెల 18న ఒక్కరోజే ఆరు లక్షల మందికి పైగా పనులకు హాజరుకావడం నవంబర్‌లో అత్యధికమని వెల్లడించారు. బుధవారం సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో రోజువారీ సగటు హాజరును గ్రామపంచాయతీకి 47 నుంచి 60 మందికి పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించి, శిక్షణ పొందిన వారికి డిసెంబర్ 1 నుంచి బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్‌డ్యాంలు, ఊటకుంటల నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. జలసిరి కింద 88,675 పనులు ప్రారంభం కాగా, 28,646 పూర్తయ్యాయని అధికారులు వివరించారు. మిగిలిన పనులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా సంఘాల భవనాలు, గోదాములు, గ్రామీణ రహదారులు, పాఠశాలల ప్రహరీల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. చెరువులు, కాలువల్లో పూడికతీత, నీటి వనరుల పునరుద్ధరణ పనులను ఉపాధి హామీతో అనుసంధానించాలని చెప్పారు. మరోవైపు 4.70 లక్షల మహిళా సంఘాల్లో ఆరోగ్యం, పోషణ, ఆహారం, పారిశుద్ధ్యం తదితర 18 అంశాలపై నెలవారీ సమావేశాలు నిర్వహించేందుకు రూపొందించిన శిక్షణ సామగ్రిని మంత్రి ఆవిష్కరించారు.



రాబోయే ఎన్నికలకు సిద్ధమవ్వాలి

హైదరాబాద్, నవంబర్ 19:

రాబోయే ఎన్నికలకు సమన్వయంతో సిద్ధమవ్వడంతోపాటు, రాష్ట్రవ్యాప్తంగా పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ సంస్థాగత సమావేశం గురువారం జరిగింది. రామచందర్‌రావు అధ్యక్షతన రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆశిష్ షెలార్ సమక్షంలో జరిగిన ఈ భేటీలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డితోపాటు వివిధ మోర్చాల రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పార్టీ నాయకత్వానికి, వివిధ మోర్చాలకు మధ్య సమన్వయాన్ని మరింత పెంచడంపై నాయకులు సమావేశంలో చర్చించారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల కార్యక్రమాల్లో అన్ని మోర్చాలు చురుగ్గా పాల్గొనేలా చూడటంపై దృష్టి సారించారు. పార్టీ కార్యక్రమాలతో పాటు కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు.

గడ్కరీతో రామచందర్‌రావు భేటీ

కాగా, ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) సదస్సులో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు విచ్చేసిన కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడ ఎన్.రామచందర్ రావు హెచ్‌ఐసీసీ నోవోటెల్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. వారిద్దరూ పలు విషయాలపై చర్చించుకున్నారు.





2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ

- **2034 నాటికి ట్రిలియన్ డాలర్ లక్ష్యం**
- **జాతీయ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతానికి పెంపు**
- **ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య అతిపెద్ద తయారీ కారిడార్**
- **రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి**
- **ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, నవంబర్ 19:

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో గురువారం ప్రారంభమైన ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ 85వ వార్షిక సదస్సులో ఆయన మాట్లాడుతూ.. 2034 నాటికే ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ స్థాయికి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. దేశ జనాభాలో 2.5 శాతం ఉన్న తెలంగాణ జాతీయ జీడీపీలో ప్రస్తుతం 5 శాతం వాటా అందిస్తోందని, 2047 నాటికి దాన్ని 10 శాతానికి పెంచుతామని తెలిపారు. గొప్ప రహదారులే దేశాలను అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలుగా మారుస్తాయని పేర్కొన్నారు.

రాష్ట్రాన్ని మూడు ఆర్థిక జోన్లుగా అభివృద్ధి చేస్తున్నామని సీఎం వివరించారు. ఓఆర్ఆర్ పరిధిలోని హైదరాబాద్‌లో సేవల రంగానికి, ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య తయారీ రంగానికి, ఆర్ఆర్ఆర్ వెలుపల వ్యవసాయ, అనుబంధ పరిశ్రమలకు ప్రాధాన్యమిస్తామన్నారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సహకరించాలని కోరారు. జాతీయ ప్రయోజనాలు, మౌలిక వసతుల కల్పనలో రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. వైద్య రంగంలో ఉస్మానియా, నిమ్స్, టిమ్స్, వరంగల్ ఆసుపత్రుల ద్వారా 8 వేల పడకలు అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు ప్రకటించి, పెట్టుబడిదారులను ఆహ్వానించారు.

ఓయాసిస్ ఫెర్టిలిటీ కేంద్రాల్లో అక్రమ అండాల సేకరణ

హైదరాబాద్, నవంబర్ 19:

ఫెర్టిలిటీ కేంద్రాల అక్రమ అండాల సేకరణ వ్యవహారంలో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. ఓయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ వైద్యుల పాత్రతోనే ఈ దందా సాగినట్లు పోలీసుల రిమాండ్ రిపోర్టులో వెల్లడైంది. ఒకే చోట అనుమతి తీసుకుని ఓయాసిస్, సద్గురు సంస్థలు మొత్తం 43 కేంద్రాలను నిర్వహించినట్లు దర్యాప్తులో గుర్తించారు.

బ్రోకర్లు ఇతర రాష్ట్రాల నుంచి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళలను హైదరాబాద్‌కు తీసుకొచ్చి, ఒక్కో అండం దానానికి రూ.50 వేల వరకు ఆశ చూపినట్లు పోలీసులు తెలిపారు. బేగంపేటలోని అమీ నీతా గర్ల్స్ హాస్టల్‌లో ఉంచి, వైద్యుల పర్యవేక్షణ లేకుండానే హార్మోన్ ఇంజెక్షన్లు ఇచ్చినట్లు ఆరోపించారు. అక్కడ మందుల వైల్స్, ఉపయోగించిన ఇంజెక్షన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బంజారాహిల్స్, దిల్‌సుఖ్‌నగర్ కేంద్రాల్లో అండాలు సేకరించి ఐవీఎఫ్ చికిత్సకు వినియోగించినట్లు తేలింది. జనవరి నుంచి అక్టోబర్ వరకు 66 డోనర్ కేసులు నమోదైనా అధికారులకు 47 మంది వివరాలే అందించారు. మిగిలిన 19 మంది రికార్డులు కనిపించక పోవడం అనుమానాలకు తావిస్తోంది. బ్రోకర్లకు ఒక్కో డోనర్‌కు రూ.65 వేల వరకు చెల్లించేలా ఒప్పందాలు చేసుకున్నట్లు రిపోర్టులో పేర్కొన్నారు. సేకరించిన అండాలను గచ్చిబౌలి, ఉప్పల్, టోలిచౌకి, మలక్‌పేట కేంద్రాలకు తరలించారు. ఓయాసిస్ ఎండీ డాక్టర్ దుర్గారావు, బ్రోకర్లు అమిత్ శర్మ, నిఖత్ పర్వీన్ సహా పలువురు పరారీలో ఉన్నారు. మలక్‌పేట బ్రాంచ్ ఇన్‌చార్జ్ ఆనంద్‌రాజ్, అడ్మిన్ సుభానీ షేక్‌లను పోలీసులు అరెస్టు చేసి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపాలని కోర్టును కోరారు. బీఎన్ఎస్, ఏఆర్‌టీ చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



డ్రగ్స్ మహమ్మారిపై సమరశంఖం..

హైదరాబాద్, నవంబర్ 19:

యువత బంగారు భవిష్యత్తును చిదిమేస్తున్న మత్తుపదార్థాల మహమ్మారిని తరిమికొట్టేందుకు సినీ, రాజకీయ రంగాలు ఏకమవుతున్నాయి. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 25, 26, 27 తేదీల్లో హైదరాబాద్ మహానగరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'నషా ముక్త్ భారత్ యాత్ర' (హైదరాబాద్ వాక్)కు ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ మహా ప్రజా ఉద్యమంలో భాగస్వాములు కావాలని నాగార్జునను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇద్దరూ కలిసి యాత్రకు సంబంధించిన టీషర్టులను ఆవిష్కరించారు.

సమాజాన్ని, ముఖ్యంగా యువత జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ రక్కసిని అంతమొందించడం మనందరి సామాజిక బాధ్యతని అక్కినేని నాగార్జున అన్నారు. ఆరోగ్యకరమైన, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం జరిగే ఇలాంటి గొప్ప కార్యక్రమాలకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన "నషా ముక్త్ యువా ఫర్ వికసిత్ భారత్" పిలుపు మేరకు, 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశాన్ని నిర్మించాలన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృఢ సంకల్పంతో ఈ యాత్రను చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భావితరాల భద్రత కోసం నిర్వహిస్తున్న ఈ మహా యజ్ఞంలో యువత, తల్లిదండ్రులు, నగర ప్రజలు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

స్టాలిన్‌ను ఓడించిన టీవీకే ఎమ్మెల్యే
వీఎస్ బాబు కన్నుమూత

- 75 ఏళ్ల వయసులో గుండెపోటుతో తుదిశ్వాస
- సెప్టెంబర్ 9 నుంచి ఆసుపత్రిలో చికిత్స
- కొలత్తూరులో స్టాలిన్‌పై 8,795 ఓట్ల మెజారిటీతో విజయం
- డీఎంకేతో రాజకీయ ప్రస్థానం.. అన్నాడీఎంకేలోనూ కొంతకాలం
- తమిళనాడు అసెంబ్లీలో ఖాళీల సంఖ్య ఆరుకు చేరిక



చెన్నై, నవంబర్ 19:

తమిళనాడు రాజకీయాల్లో విషాదం చోటుచేసుకుంది. కొలత్తూరు నియోజక వర్గంలో మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను ఓడించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) ఎమ్మెల్యే వీఎస్ బాబు (75) కన్నుమూశారు. శ్వాసకోశ సమస్యలతో సెప్టెంబర్ 9న చెన్నైలోని ఎంజీఎం హెల్త్‌కేర్ ఆసుపత్రిలో చేరిన ఆయన ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్యం విషమించడంతో గురువారం మధ్యాహ్నం 2.24 గంటలకు గుండెపోటుతో మరణించినట్లు ఆసుపత్రి వర్గాలు ప్రకటించాయి. డీఎంకేలో ఏరియా కార్యదర్శిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన బాబు 2006లో పురసవాక్కం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2011లో కొలత్తూరు నుంచి స్టాలిన్ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం డీఎంకేకు దూరమై 2016లో అన్నాడీఎంకేలో చేరారు. ఈ ఏడాది టీవీకేలో చేరి 2026 అసెంబ్లీ ఎన్నికల్లో కొలత్తూరు నుంచి పోటీ చేశారు. బాబుకు 82,997 ఓట్లు రాగా, స్టాలిన్‌కు 74,202 ఓట్లు వచ్చాయి.



దత్తత పిల్లలకు ప్రత్యేక గుర్తింపు వద్దు: కేరళ హైకోర్టు

- అధికారిక పత్రాల్లో 'దత్తపుత్రుడు, దత్తపుత్రిక' పదాల తొలగింపునకు ఆదేశం
- సొంత కుమారుడు, కుమార్తెగానే గుర్తించాలని స్పష్టీకరణ
- ఈ-డిస్ట్రిక్ట్ పోర్టల్‌లో నెల రోజుల్లో నిబంధనల మార్పు
- రెండు వారాల్లో పిటిషనర్‌కు కొత్త వారసత్వ ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని ఆదేశం

తిరువనంతపురం, నవంబర్ 19:

దత్తత తీసుకున్న పిల్లలను ప్రభుత్వ రికార్డుల్లో ప్రత్యేకంగా 'దత్తపుత్రుడు', 'దత్తపుత్రిక'గా పేర్కొనే విధానాన్ని తొలగించాలని కేరళ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వారిని తల్లిదండ్రుల సొంత కుమారుడు, కుమార్తెగానే గుర్తించాలని జస్టిస్ పీవీ కున్ని కృష్ణన్ స్పష్టం చేశారు.

హిందూ దత్తత, మనోపర్తి చట్టం 1956లోని సెక్షన్ 12 ప్రకారం దత్తత తీసుకున్నప్పటి నుంచి పిల్లలకు సొంత సంతానంతో సమానమైన హక్కులు ఉంటాయని కోర్టు పేర్కొంది. అధికారిక పత్రాల్లో దత్తత అనే పదం ప్రస్తావించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. 1990లో నెల రోజుల వయసులో దత్తత తీసుకున్న తనను అన్ని ధ్రువపత్రాల్లో కుమార్తెగా పేర్కొన్నప్పటికీ, తండ్రి మరణానంతరం 2024లో జారీ చేసిన వారసత్వ పత్రంలో 'దత్తపుత్రిక'గా నమోదు చేయడాన్ని ఓ మహిళ కోర్టులో సవాలు చేశారు. ఈ-డిస్ట్రిక్ట్ పోర్టల్ నిబంధనల ప్రకారమే అలా పేర్కొన్నామన్న ప్రభుత్వ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. పిటిషనర్‌కు రెండు వారాల్లోగా 'కుమార్తె' అని పేర్కొంటూ కొత్త వారసత్వ పత్రం ఇవ్వాలని త్రిసూర్ తహసీల్దార్‌ను ఆదేశించింది. నెల రోజుల్లోగా ఈ-డిస్ట్రిక్ట్ పోర్టల్ నుంచి దత్తపుత్రుడు, దత్తపుత్రిక అనే ఆప్షన్లను తొలగించి నిబంధనలు సవరించాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది.

బీమా గడువు ముగిసిన వాహనాలకు జరిమానాలుండవు

- అవగాహన కోసమే ఎస్ఎంఎస్ హెచ్చరికలన్న ఎన్‌హెచ్ఏఐ

న్యూఢిల్లీ, నవంబర్ 19:



వాహన బీమా గడువు ముగియనున్న విషయాన్ని ముందుగానే గుర్తు చేస్తూ జాతీయ రహదారులపై ప్రయాణించే కొంతమంది వాహనదారులకు పంపిస్తున్న ఎస్ఎంఎస్ సందేశాలపై నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) స్పష్టత ఇచ్చింది. ఈ సందేశాలు కేవలం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతిపాదించిన కార్యక్రమంలో భాగంగా ప్రయోగాత్మకంగా పంపిస్తున్నవేనని వెల్లడించింది. బీమా గడువు ముగిసిన వాహనాలకు టోల్ ప్లాజాల వద్ద ఎలాంటి చలాన్లు జారీ చేయడం లేదని, జరిమానాలు కూడా విధించడం లేదని స్పష్టం చేసింది. గురువారం కేంద్ర రోడ్లు, జాతీయ రహదారుల శాఖ ఈ విషయాన్ని ఓ ప్రకటనలో తెలిపింది. వాహన బీమా పాలసీల గడువు ముగిసే తేదీలను ముందుగానే వాహన యజమానులకు తెలియజేయడమే ఈ ఎస్ఎంఎస్ వ్యవస్థ ప్రధాన ఉద్దేశమని ఎన్‌హెచ్ఏఐ పేర్కొంది. బీమా గడువు ముగిసేలోపు పాలసీలను పునరుద్ధరించుకునేలా వాహనదారులను అప్రమత్తం చేయడం ద్వారా నిరంతర బీమా రక్షణను ప్రోత్సహించాలన్నది ఈ కార్యక్రమం లక్ష్యమని వివరించింది. ఈ సందేశాలకు టోల్ ప్లాజాల వద్ద అమలయ్యే ఎలాంటి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలతోనూ సంబంధం లేదని పేర్కొంది. మోటారు వాహనాల బీమా గడువును సకాలంలో పునరుద్ధరించుకోవడం కూడా రహదారి భద్రతా నిబంధనల్లో భాగమేనని గుర్తు చేసింది.

పెట్టుబడుల నిర్ణయాల్లో 'ఇండియా ఫస్ట్'కు ప్రాధాన్యం: మోదీ

- రాబోయే 20 ఏళ్ల పెట్టుబడులకు ఇదే ప్రాతిపదిక కావాలి
- వ్యవసాయం, ఔషధ రంగాల్లో పెట్టుబడులు పెంచాలి
- దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలి
- పన్ను రాయితీల ప్రయోజనాలు ఉద్యోగులకూ అందాలి
- నాణ్యత పెంచి ప్రపంచ మార్కెట్లలో పోటీ పడాలి
- సంస్కరణలపై నేరుగా సూచనలు చేయాలని పరిశ్రమలకు పిలుపు

న్యూఢిల్లీ, నవంబర్ 19:

భారత్‌ను స్వయం సమృద్ధి దేశంగా తీర్చిదిద్దడంలో పరిశ్రమలు కీలక పాత్ర పోషించాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాబోయే 20 ఏళ్లలో ప్రతి దీర్ఘకాలిక పెట్టుబడి నిర్ణయం 'ఇండియా ఫస్ట్' ప్రాతిపదికగా ఉండాలని సూచించారు. దిల్లీలో జరిగిన ఫిక్కీ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో పెట్టుబడులు పెంచాలని, దేశాభివృద్ధికి అవసరమైన సంస్కరణలపై నేరుగా తనకు సూచనలు చేయాలని పరిశ్రమల ప్రతినిధులను కోరారు.

మహాత్మాగాంధీ వందేళ్ల క్రితమే స్వదేశీ ఉత్పత్తులు, స్వయం సమృద్ధి గురించి చెప్పారని గుర్తుచేసిన మోదీ.. దేశీయ వస్తువుల నాణ్యతను పెంచి అంతర్జాతీయ మార్కెట్లలో పోటీపడాలని సూచించారు. విదేశాల్లో భారత ఉత్పత్తులకు ఉన్న డిమాండ్‌ను గుర్తించి, అందుకు అనుగుణంగా రైతుల నుంచి పంటల సేకరణకు వ్యవస్థలు ఏర్పాటు చేయాలన్నారు. ఔషధాల తయారీలో ఉపయోగించే ఏపీఐలు, బల్క్ డ్రగ్స్ వంటి ముడి పదార్థాలను దేశీయంగా ఉత్పత్తి చేసి దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరారు.

కార్పొరేట్ పన్నును 30 నుంచి 22 శాతానికి తగ్గించామని, కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఆదాయానికి పన్ను మినహాయింపు కల్పించామని తెలిపారు. పన్ను రాయితీలతో పరిశ్రమలకు కలిగిన ప్రయోజనాలను ఉద్యోగుల సంఖ్య, వేతనాల పెంపు రూపంలో వారికి కూడా అందించారా అని ప్రశ్నించారు.

గత 1213 ఏళ్లలో సుమారు 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని ప్రపంచ బ్యాంకు నివేదికను ప్రస్తావించారు. అక్టోబర్‌లో వస్తు ఎగుమతులు 50 బిలియన్ డాలర్లకు చేరి రికార్డు సృష్టించాయని వెల్లడించారు. భారత్‌తో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా లభిస్తున్న అవకాశాలను పరిశ్రమలు వినియోగించుకోవాలని సూచించారు. దేశీయ వినియోగదారులకు కూడా ఎగుమతి ప్రమాణాలతో కూడిన నాణ్యమైన వస్తువులు అందించాలని స్పష్టం చేశారు.



'భారత్ 2047' ఇతివృత్తంతో జరిగిన ఈ సదస్సుకు పరిశ్రమల ప్రముఖులు, రాయబారులు, విధాన నిర్ణేతలు సహా 2,500 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. 1927లో ఏర్పాటైన ఫిక్కీ 2027 ఏప్రిల్ 7న వందేళ్లు పూర్తి చేసుకోనుంది.

ఎన్నికల సవాళ్లను ఎదుర్కొంటూ పోరాటం కొనసాగిస్తాం: రాహుల్

- ఎన్నికల లోపాల పేరుతో పోటీకి దూరమైతే ప్రజాస్వామ్యానికి ముప్పు
- చికాగో విశ్వవిద్యాలయ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత వ్యాఖ్యలు
- ప్రజాస్వామ్య హక్కులను మోదీ ప్రభుత్వం దెబ్బతీస్తోందని జైరాం రమేశ్ ఆరోపణ
- ధరల పెరుగుదల, నిరుద్యోగంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 19:

భారత ప్రజాస్వామ్యంపై నమ్మకంతో ఎన్నికల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ పోరాటం కొనసాగిస్తామని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థలో లోపాలు ఉన్నాయని పోటీకి దూరమైతే ప్రజాస్వామ్యానికి ముగింపు పలికినట్లేనని అన్నారు. అమెరికా పర్యటనలో భాగంగా చికాగో విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల ప్రజాస్వామ్య హక్కులను బలహీనపరుస్తోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. పెద్ద నోట్ల రద్దును 'ఓటు బందీ'గా అభివర్ణించారు. ఓట్ల దొంగతనం కేవలం ఎన్నికల అక్రమాలకు సంబంధించిన అంశం కాదని, ప్రజల హక్కులు, గొంతుకపై జరుగుతున్న దాడి అని ఎక్స్ వేదికగా విమర్శించారు. పేదలు, కార్మికులు, రైతులు, యువత, మధ్యతరగతి ప్రజలకు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఓటే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు.



సామాన్యుల సమస్యల కంటే కార్పొరేట్ ప్రయోజనాలకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని జైరాం రమేశ్ విమర్శించారు. ధరల పెరుగుదల ప్రజల పొదుపును దెబ్బతీస్తోందని, నిరుద్యోగం యువత భవిష్యత్తును ప్రభావితం చేస్తోందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మార్పులు కార్మికుల ఉపాధి హక్కులపై ప్రభావం చూపుతున్నాయని ఆరోపించారు.

దావూద్ పాత నివాసం కూల్చివేతకు హైకోర్టు బ్రేక్

- భెండి బజార్‌లోని పాత భవనంపై బీఎంసీ బుల్డోజర్లు
- ప్రమాదకర భవనంగా గుర్తించి కూల్చివేత ప్రారంభం
- ఆస్తి వక్ఫ్‌కు చెందినదంటూ హైకోర్టును ఆశ్రయించిన ఇద్దరు
- తదుపరి విచారణ వరకు యథాతథ స్థితికి న్యాయస్థానం ఆదేశం
- నవంబర్ 25కు వాయిదా పడిన తదుపరి విచారణ

ముంబయి, నవంబర్ 19:

అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం కుటుంబం ఒకప్పుడు నివసించిన ముంబయిలోని పాత భవనం కూల్చివేతకు బాంబే హైకోర్టు తాత్కాలికంగా అడ్డుకట్ట వేసింది. భెండి బజార్‌లోని పక్మోడియా స్ట్రీట్‌లో ఉన్న హాజీ ఇస్మాయిల్ హాజీ హబీబ్ ముసాఫిర్‌ఖానా భవనాన్ని బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) అధికారులు గురువారం కూల్చడం ప్రారంభించారు. అయితే ఆస్తి హక్కులపై పిటిషన్లు దాఖలు కావడంతో న్యాయస్థానం జోక్యం చేసుకుంది. దావూద్ 1970వ దశకంలో తన కుటుంబంతో కలిసి ఈ భవనంలో నివసించాడు. 1986లో భారత్ విడిచివెళ్లే వరకు ఈ ప్రాంతం అతడి కార్యకలాపాలకు కేంద్రంగా ఉండేది. కాలక్రమంలో శిథిలావస్థకు చేరిన భవనాన్ని బీఎంసీ అధికారులు అత్యంత ప్రమాదకరమైన సీ1 కేటగిరీగా గుర్తించారు. దీంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేత చేపట్టారు. అయితే ఈ భవనం హాజీ ఇస్మాయిల్ హాజీ హబీబ్ ముసాఫిర్‌ఖానా ట్రస్ట్‌కు చెందినదని, 1864లో హజ్ యాత్రికుల విశ్రాంతి భవనం, మసీదు నిర్మాణం కోసం కేటాయించిన వక్ఫ్ ఆస్తి అని ఇద్దరు పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. బీఎంసీ నోటీసులు, కూల్చివేత చర్యలు నిబంధనలకు విరుద్ధమని అభ్యంతరం వ్యక్తం చేశారు. భెండి బజార్ పునరాభివృద్ధి ప్రాజెక్టుతోనూ ఈ ఆస్తి వివాదానికి సంబంధం ఉంది. పిటిషన్లపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మహేశ్ చంద్ర త్రిపాఠి, జస్టిస్ అద్వైత్ సేథ్నాతో కూడిన ధర్మాసనం తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు కూల్చివేత నిలిపివేయాలని ఆదేశించింది. నవంబర్ 25న తదుపరి విచారణ జరిగే వరకు భవనంపై యథాతథ స్థితి కొనసాగించాలని స్పష్టం చేసింది.



భారతీయులకు జనవరి 1 నుంచి
వీసా–ఫ్రీ ఎంట్రీ బంద్



సింగపూర్, నవంబర్19:

భారతీయ పౌరులకు కల్పిస్తున్న వీసా రహిత ప్రవేశ సౌకర్యాన్ని వచ్చే ఏడాది జనవరి 1 నుంచి రద్దు చేయనున్నట్లు మలేషియా ఇమిగ్రేషన్ విభాగం ప్రకటించింది. ఆగ్నేయాసియా దేశమైన మలేషియాకు ప్రయాణించే భారతీయులకు 30 రోజుల పాటు వీసా మినహాయింపు ఉండేది. ప్రయాణానికి మూడు రోజుల ముందుగా 'మలేషియా డిజిటల్ అరైవల్ కార్డ్'కోసం నమోదు చేసుకుంటే సరిపోయేది. ఈ వీసా మినహాయింపును 2023 డిసెంబర్ 1న ప్రవేశపెట్టారు, ఆ తర్వాత దీనిని 2026 చివరి వరకు పొడిగించారు. భారతీయులకు వీసా-ఫ్రీ ఎంట్రీ సదుపాయం 2027 జనవరి 1 నుంచి రద్దవుతుందని పేర్కొంటూ మలేషియా ఇమిగ్రేషన్ విభాగం ఈ నెల 17న నోటీసు జారీ చేసింది. ఇకపై మలేషియాకు వెళ్లే భారతీయ పౌరులు, అక్కడికి చేరుకోకముందే చెల్లుబాటు అయ్యే వీసాను పొందాల్సి ఉంటుంది.

డ్రగ్స్ రహిత భారత్‌ను నిర్మించాలి

- సమాజం, ఆధ్యాత్మిక సంస్థలు, విద్యా సంస్థలు చొరవ తీసుకోవాలి
- ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

న్యూఢిల్లీ, నవంబర్ 19:

: మాదకద్రవ్య రహిత భారతదేశాన్ని నిర్మించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఈ విషయంలో సమాజం, ఆధ్యాత్మిక సంస్థలు, విద్యా సంస్థల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచాలని పిలుపునిచ్చారు. ఆయా సంస్థలు చొరవ తీసుకోవాలని కోరారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా చేపట్టే కార్యక్రమాలు రొటీన్‌గా ఉండొద్దని, ప్రజలపై ప్రభావం చూపేలా రూపొందించాలని అన్నారు. మనుషుల్లో వైకల్యాలను ముందుగానే గుర్తించడంలో, వాటికి సంబంధించి సమాజంలో ఉన్న వివక్షను అధిగమించడంలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని పేర్కొన్నారు. గురువారం సామాజిక న్యాయం, సాధికారతపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో మోదీ మాట్లాడారు. ప్రజలకు అవసరమైన సాంకేతికతలను చౌకగా రూపొందించడానికి స్టార్టప్‌లను ప్రోత్సహించాలని స్పష్టంచేశారు. నషా ముక్త్ భారత్ దిశగా సమాజం మొత్తం పాలుపంచుకోవాలని విన్నవించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టుచేశారు. ఈ శిఖరాగ్ర సమావేశంలో జరిగిన చర్చలు, కార్యాచరణ అంశాలు కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి లక్ష్యస్ఫూర్తిని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. ఒకరి అనుభవాలు, ఆవిష్కరణల నుంచి మరొకరు నేర్చుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. సంకోచం, అవగాహన లోపం వంటి కారణాల వల్ల తల్లిదండ్రులు తరచుగా తమ పిల్లల్లోని సమస్యలను గుర్తించలేకపోతున్నారని, దానివల్ల పిల్లలు సకాలంలో సహాయం పొందలేకపోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ పరిస్థితిలో తప్పని సరిగా మార్పు రావాలని ప్రధానమంత్రి తేల్చిచెప్పారు.



గ్రాషా మషెల్‌కు ఇందిర శాంతి పురస్కారం

న్యూఢిల్లీ, నవంబర్ 19:

ఇందిరా గాంధీ శాంతి, నిరాయుధీకరణ, అభివృద్ధి పురస్కారాన్ని మొజాంబిక్ నాయకురాలు గ్రాషా మషెల్ అందుకున్నారు. ఢిల్లీలోని జవహర్ భవన్‌లో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో గ్రాషా మషెల్‌కు కాంగ్రెస్ అగ్ర నేత, ఇందిరా గాంధీ మెమోరియల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ప్రదానం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు, చిన్నారుల హక్కుల పరిరక్షణ కోసం పాటుపడుతున్నందుకుగాను గ్రాషా మషెల్‌కు ఈ అవార్డు కింద ప్రశంసా పత్రంతోపాటు రూ.కోటి నగదును అందజేశారు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యం, మార్పు తీసుకురావాలనే సంకల్ప బలం ఆధారంగానే నాయకత్వ పటిమను అంచనా వేయగలమని ఇందిరా గాంధీ వంటివారి జీవితాలు మనకు గుర్తుచేస్తాయని ఈ సందర్భంగా సోనియా తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, శివశంకర్ మీనన్ పాల్గొన్నారు.

టోల్ ప్లాజా దాటితే బీమా పరిస్థితి బయటపడుతుంది

- **బీమా లేని వాహనాలకు ఎస్ఎంఎస్ హెచ్చరిక.. రెండోసారి రూ.10 వేల వరకు జరిమానా**

న్యూఢిల్లీ, నవంబర్ 19



జాతీయ రహదారులపై బీమా లేకుండా వాహనాలు నడిపే వారికి ఇకపై మరింత కఠిన పరిస్థితులు ఎదురుకానున్నాయి. వాహనాలకు తప్పనిసరిగా ఉండాల్సిన థర్డ్‌పార్టీ బీమా చెల్లుబాటును టోల్ ప్లాజాల వద్దనే గుర్తించే విధానాన్ని భారత జాతీయ రహదారుల సంస్థ (NHAI) ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. ప్రస్తుతం ఢిల్లీలోని ముండ్కా టోల్ ప్లాజా వద్ద ఈ వ్యవస్థను పరీక్షిస్తున్నారు. వాహనం టోల్ దాటగానే బీమా తనిఖీటోల్ ప్లాజా గుండా వాహనం వెళ్లినప్పుడు దాని రిజిస్ట్రేషన్ వివరాలను వాహన్ (VAHAN) డేటాబేస్‌లోని బీమా వివరాలతో ఆటోమేటిక్‌గా సరిపోల్చే విధంగా ఈ వ్యవస్థను రూపొందించారు. వాహన్ డేటాబేస్‌ను జాతీయ సమాచార కేంద్రం (NIC) నిర్వహిస్తోంది. బీమా గడువు ముగిసిందా లేదా చెల్లుబాటు అయ్యే థర్డ్‌పార్టీ బీమా ఉందా అనే విషయాన్ని వ్యవస్థ స్వయంచాలకంగా పరిశీలిస్తుంది.కొద్ది నిమిషాల్లోనే మొబైల్‌కు ఎస్ఎంఎస్‌వాహనానికి బీమా గడువు ముగిసినట్లు లేదా చెల్లుబాటు అయ్యే బీమా లేనట్లు గుర్తిస్తే, రిజిస్టర్ చేసిన వాహన యజమాని మొబైల్ నంబర్‌కు కొద్ది నిమిషాల్లోనే ఎస్ఎంఎస్ పంపుతారు. అందులో వాహనం రిజిస్ట్రేషన్ నంబర్, టోల్ ప్లాజా దాటిన సమయం, బీమా గడువు ముగిసిన తేదీ వంటి వివరాలు ఉంటాయి. బీమాను వెంటనే పునరుద్ధరించుకోవాలని, లేకపోతే మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానా ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తారువెంటనే జరిమానా పడుతుందా ?ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం ఉంది. టోల్ ప్లాజా దాటిన వెంటనే ప్రతి బీమా లేని వాహనానికి ఆటోమేటిక్‌గా రూ.10,000 జరిమానా పడుతుందని ప్రస్తుతం చెప్పలేం. ముండ్కా టోల్ ప్లాజా వద్ద జరుగుతున్నది ప్రధానంగా వ్యవస్థను పరీక్షించడం, బీమా గడువు ముగిసిన వాహన యజమానులను అప్రమత్తం చేయడం కోసం చేపట్టిన పైలట్ ప్రాజెక్టు. దేశవ్యాప్తంగా ఎప్పుడు అమలు చేస్తారనే తేదీని NHAI ఇంకా ప్రకటించలేదు.జరిమానా ఎంత?చెల్లుబాటు అయ్యే థర్డ్‌పార్టీ బీమా లేకుండా వాహనం నడపడం మోటారు వాహనాల చట్టం కింద నేరం. ప్రస్తుత నిబంధనల ప్రకారం మొదటి ఉల్లంఘనకు వాహనం ప్రాథమిక బీమా ప్రీమియం మొత్తానికి మూడు రెట్లు లేదా రూ.5,000—ఏది ఎక్కువైతే అది జరిమానాగా విధించే అవకాశం ఉంది. రెండోసారి లేదా తదుపరి ఉల్లంఘనకు ప్రాథమిక ప్రీమియం ఐదు రెట్లు లేదా రూ.10,000—ఏది ఎక్కువైతే అది జరిమానా కావచ్చు.దేశవ్యాప్తంగా అమలుకు అవకాశం ముండ్కా వద్ద ప్రయోగం విజయవంతమై వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుందని నిర్ధారణ అయితే ఇతర టోల్ ప్లాజాలకు కూడా విస్తరించే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా అమలు చేస్తే, ప్రతి వాహనాన్ని ట్రాఫిక్ పోలీసులు ఆపి పత్రాలు తనిఖీ చేయాల్సిన అవసరం తగ్గడంతో పాటు బీమా లేని వాహనాలను సులభంగా గుర్తించే అవకాశం ఉంటుంది. ఎందుకు ఈ చర్య?బీమా లేని వాహనాలు ప్రమాదాలకు గురైనప్పుడు బాధితులకు పరిహారం పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల వాహనదారులు తమ థర్డ్‌పార్టీ బీమాను గడువు ముగియకముందే పునరుద్ధరించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ కొత్త వ్యవస్థ ప్రధానంగా వాహనదారులను ముందుగానే అప్రమత్తం చేసి బీమా పునరుద్ధరణకు ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుంది.వాహనదారులకు సూచన: మీ వాహన బీమా గడువు ఎప్పుడు ముగుస్తుందో ఒకసారి పరిశీలించండి. బీమా గడువు ముగిసినట్లయితే వాహనాన్ని రోడ్డుపై నడపకుండా ముందుగా చెల్లుబాటు అయ్యే థర్డ్‌పార్టీ బీమా తీసుకోవడం మంచిది.

దేశ అభివృద్ధికి కేంద్ర–రాష్ట్రాల సమన్వయం కీలకం

- **సహకార సమాఖ్యవాదానికి రాజ్యాంగం ప్రాధాన్యం**

న్యూఢిల్లీ, నవంబర్ 19

భారతదేశ సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతో పనిచేయడం అత్యంత కీలకమని నిపుణులు పేర్కొంటున్నారు. కేంద్రం-రాష్ట్రాల మధ్య సహకారం, సమన్వయాన్ని పెంచే విధానాన్నే *"సహకార సమాఖ్యవాదం" (Cooperative Federalism)*గా వ్యవహరిస్తారు.

భారత రాజ్యాంగం కేంద్రం, రాష్ట్రాల మధ్య శాసన, పరిపాలనా, ఆర్థిక అధికారాలను విభజించింది. అయితే దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, జాతీయ ప్రాధాన్యత కలిగిన కార్యక్రమాల అమలులో రెండు స్థాయిల ప్రభుత్వాలు పరస్పర సహకారంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. కేంద్ర-రాష్ట్రాల సమన్వయం ఎలా?

1. ఆర్థిక సహకారం:

కేంద్రం రాష్ట్రాలకు పన్నుల వాటా, గ్రాంట్లు, వివిధ కేంద్ర పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుంది. ఆర్థిక సంఘం కేంద్ర పన్నుల ఆదాయంలో రాష్ట్రాల వాటాకు సంబంధించిన సిఫార్సులు చేస్తుంది.

2. జీఎస్టీ మండలి:

వస్తు, సేవల పన్ను విధానంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి నిర్ణయాలు తీసుకునే ముఖ్యమైన వేదిక జీఎస్టీ మండలి. ఇది సహకార సమాఖ్యవాదానికి ముఖ్యమైన ఉదాహరణగా పరిగణించబడుతుంది.

3. నీతి ఆయోగ్:

రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి అభివృద్ధి విధానాలను రూపొందించడంలో నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషిస్తుంది. రాష్ట్రాల అవసరాలు, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడంపై ఇది దృష్టి పెడుతుంది.

4. అంతరాష్ట్ర మండలి:

కేంద్రం-రాష్ట్రాల మధ్య, అలాగే రాష్ట్రాల మధ్య తలెత్తే సమస్యలపై చర్చించడానికి అంతరాష్ట్ర మండలి ఒక ముఖ్యమైన వేదిక.

5. జాతీయ అభివృద్ధి కార్యక్రమాలు:

విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, పేదరిక నిర్మూలన వంటి రంగాల్లో కేంద్ర-రాష్ట్రాల సమన్వయం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయవచ్చు.రాజ్యాంగ పరంగా ముఖ్యమైన అంశాలు భారత రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్లో కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలను పేర్కొన్నారు. వీటి ద్వారా కేంద్రం, రాష్ట్రాల శాసనాధికారాల పరిధిని నిర్ణయించారు.ఆర్టికల్ 246 ప్రకారం కేంద్రం, రాష్ట్రాల శాసనాధికారాలకు సంబంధించిన అంశాలను విభజించారు.ఆర్టికల్ 263 అంతరాష్ట్ర మండలి ఏర్పాటుకు సంబంధించిన నిబంధనను కలిగి ఉంది.సహకార సమాఖ్యవాదం ఎందుకు ముఖ్యం?దేశంలో ప్రాంతీయ అవసరాలు భిన్నంగా ఉంటాయి. రాష్ట్రాల పరిస్థితులు, ఆర్థిక అవసరాలు, వనరులు, ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని కేంద్రం-రాష్ట్రాలు కలిసి పనిచేస్తే అభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయి. అందువల్ల సహకారం, సంప్రదింపులు, అధికారాల సమతుల్యత, ఆర్థిక భాగస్వామ్యం భారత సమాఖ్య వ్యవస్థకు కీలకమైన అంశాలుగా ఉన్నాయి.

సీఎం రేవంత్ రెడ్డి సభకు భారీగా తరలివెళ్లిన
సంగారెడ్డి కాంగ్రెస్ శ్రేణులు

- **నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీల నుంచి ప్రత్యేక బస్సుల్లో తరలింపు**

సంగారెడ్డి సమయం న్యూస్ నవంబర్ 19

సంగారెడ్డి ఐబీ వద్దకు చేరుకుని ర్యాలీగా బయలుదేరిన నాయకులు, కార్యకర్తలుసిద్దిపేటలో గురువారంజరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సంగారెడ్డి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీల పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి ప్రత్యేక బస్సుల్లో కాంగ్రెస్ శ్రేణులు సభకు బయలుదేరారు నియోజకవర్గవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ముందుగా సంగారెడ్డి పట్టణంలోని ఐబీ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో ర్యాలీగా సిద్దిపేటకు బయలుదేరి వెళ్లారు. దీంతో ఐబీ ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సందడి నెలకొందిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల నుంచి కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా తరలివెళ్లాయి

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనితా సంతోష్, కాంగ్రెస్ నాయకులు జార్జ్, కిరణ్ గౌడ్, కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, అంకని



ప్రవీణ్, సందీప్ రెడ్డి, వంశీ, రవి నాయక్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పకడ్బందిగా అమలు చేయాలి

- **జిల్లా కలెక్టర్ సి.హెచ్ ప్రియాంక**

నారాయణపేట, నవంబర్,19(సమయం న్యూస్)

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పకడ్బందీగా అమలు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఆదేశించారు. గురువారం విసి హాల్లో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా జాతీయ కుటుంబ బీమా పథకం 18 నుండి 59 సంవత్సరాల వరకు కుటుంబంలో సభ్యులకు రేషన్ కార్డు ఆధారంగా నమోదు చేయాలన్నారు. దీని కొరకు వచ్చే దరఖాస్తులను తీసుకోవాలన్నారు.



అలాగే ఈనెల 15 నుండి వచ్చేనెల 31 వరకు జరిగే త్రాగునీటి సరఫరా కార్యక్రమంలో పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రైడే డ్రైడేగ నిర్వహించాలని తెలిపారు. ఆయా గ్రామాలలో నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను, జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని బీజేపీ నాయకులు

వలిగొండ నవంబర్ 19 (సమయం న్యూస్)

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బీజేపీ జనరల్ సెక్రటరీ గంగదారి దయాకర్ తండ్రి గంగాధర్ ఎల్లయ్య దశదిన కర్మల కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్ర శేఖర్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బందారపు లింగస్వామి, బీజేపీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ, బందారపు రాములు, బచ్చ శ్రీనివాస్, పబ్బు రమేష్, రాధారపు మల్లేశం తదితర మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందిస్తూ, ఈ కష్ట సమయంలో పార్టీ నాయకులంతా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మరింత సులభతరం

- **వన్ నేషన్–వన్ స్కాలర్‌షిప్ పోర్టల్‌పై కేంద్రం దృష్టి**

న్యూఢిల్లీ, నవంబర్ 19

దేశవ్యాప్తంగా విద్యార్థులకు వివిధ ప్రభుత్వ స్కాలర్‌షిప్ పథకాల ప్రయోజనాలను సులభంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం వన్ నేషన్-వన్ స్కాలర్‌షిప్ పోర్టల్ విధానంపై దృష్టి సారిస్తోంది. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సదస్సులో ఈ అంశంపై చర్చ జరిగింది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ స్కాలర్‌షిప్ పథకాల సమాచారాన్ని ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడం, అర్హతను గుర్తించడం, దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయడం, పారదర్శకతను పెంచడం ఈ విధానం ప్రధాన లక్ష్యాలు.ఇప్పటికే నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ (NSP) ద్వారా పలు స్కాలర్‌షిప్ పథకాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. విద్యార్థులకు డిజిటల్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడంతో పాటు గ్రామీణ, మారుమూల ప్రాంతాల విద్యార్థులకు కూడా సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని సదస్సులో చర్చించారు.

ఖైరతాబాద్‌లో 2,094 మందికి నూతన పింఛన్లు

- **ఖైరతాబాద్‌లో 2,094 మందికి నూతన చేయూత పింఛన్లు**

హైదరాబాద్, నవంబర్ 19(సమయం న్యూస్

దివంగత ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఖైరతాబాద్ నియోజకవర్గంలో 2,094 మంది లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల ప్రొసీడింగ్స్‌ను మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ బంజారా భవన్‌లో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అర్హులైన ప్రతి మహిళకు పింఛన్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.50 లక్షల మంది మహిళలకు నూతన పింఛన్లు మంజూరు చేశామని చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక మాట్లాడుతూ ఖైరతాబాద్‌లో షేక్‌పేట్ 663, ఖైరతాబాద్ 794, హిమాయత్‌నగర్ 452, నాంపల్లి 185 పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు.



1000 మందితో అంతర్జాతీయ మత్స్య, ఆక్వాకల్చర్ సదస్సు

భువనేశ్వర్, నవంబర్ 19

ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఐసీఏఆర్-కేంద్ర మంచినీటి ఆక్వాకల్చర్ సంస్థ ఆధ్వర్యంలో 14వ భారతీయ మత్స్య, ఆక్వాకల్చర్ ఫోరం ప్రారంభమైంది. నవంబర్ 18 నుంచి 20 వరకు జరిగే ఈ మూడు రోజుల సదస్సుకు భారత్‌తో పాటు మరో ఆరు దేశాల నుంచి 1,000 మందికి పైగా శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, పరిశ్రమ ప్రతినిధులు, రైతులు హాజరయ్యారు."మత్స్య, ఆక్వాకల్చర్ రంగాన్ని మార్చడం-శాస్త్రం, సమాజం మధ్య వారధి" అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నారు. మత్స్య సంపద సంరక్షణ, స్థిరమైన మత్స్య నిర్వహణ, కృత్రిమ మేధస్సు, జన్యు సాంకేతికత, ఆధునిక చేపల పెంపకం, మేత అభివృద్ధి, జల జంతువుల ఆరోగ్యం తదితర అంశాలపై చర్చలు జరుగుతున్నాయి.మత్స్యరంగంలో సాంకేతిక ఆవిష్కరణలను వేగవంతం చేసి వాటిని విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ప్రారంభోత్సవంలో ఆసియాపసిఫిక్ ఆక్వాకల్చర్ కేంద్రాల నెట్‌వర్క్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎడ్వర్డో లియానో పేర్కొన్నారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదలకు సహకార సంఘాలను బలోపేతం చేయాలని ఎన్ఎఫ్‌డీబీ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ బి.కె. బెహెరా సూచించారు.సదస్సుతో పాటు 20 సంస్థలు పాల్గొంటున్న ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఇందులో మత్స్య, ఆక్వాకల్చర్ రంగానికి చెందిన సాంకేతికతలు, ఉత్పత్తులు, నూతన ఆవిష్కరణలను ప్రదర్శిస్తున్నారు.

వీధి వ్యాపారుల జీవనోపాధికి ప్రోత్సాహం

- **పీఎం స్వనిధి సమ్మాన్ అవార్డులు–2026**

న్యూఢిల్లీ, నవంబర్ 19

వీధి వ్యాపారుల జీవనోపాధి బలోపేతం, ఆర్థిక సమగ్రత, డిజిటల్ సేవల వినియోగం, సామాజిక భద్రతలో విశేష కృషి చేసిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, పట్టణ స్థానిక సంస్థలు, రుణ సంస్థలు, భాగస్వామ్య సంస్థలకు పీఎం స్వనిధి సమ్మాన్ అవార్డులు-2026 ప్రదానం చేయనున్నారు.నవంబర్ 20న న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగే కార్యక్రమంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ అవార్డులు అందజేయనున్నారు. కేంద్ర సహాయ మంత్రి తోఖన్ సాహు ముఖ్య అతిథిగా పాల్గొంటారు.మొత్తం 52 అవార్డులు, 5 ప్రత్యేక గుర్తింపులు అందించనున్నారు. ఈ కార్యక్రమానికి సుమారు 600 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు.2020 జూన్‌లో పథకం ప్రారంభమైనప్పటి నుంచి సుమారు 81 లక్షల మంది వీధి వ్యాపారులకు 1.21 కోట్లకు పైగా రుణాలు, దాదాపు రూ.20 వేల కోట్ల మేర అందించినట్లు కేంద్రం తెలిపింది. 2025 ఆగస్టులో పథకాన్ని పునర్వ్యవస్థీకరించి 2030 మార్చి వరకు పొడిగించారు. రెండో విడత రుణాన్ని తిరిగి చెల్లించిన అర్హులైన లబ్ధిదారులకు రూ.30 వేల వరకు యూపీఐ అనుసంధానిత రూపే క్రెడిట్ కార్డు అందించే విధానం కూడా ప్రవేశపెట్టారు. అలాగే పథకాన్ని పట్టణ ప్రాంతాలకే పరిమితం కాకుండా జనగణన పట్టణాలు, పట్టణ పరిసర ప్రాంతాలకు విస్తరించారు.

రేవంత్ సభతో సిద్దిపేటకు ఒరిగిందేమీ లేదు

హైదరాబాద్, నవంబర్ 19:

సిద్దిపేటలో సీఎం రేవంత్‌రెడ్డి సభ తిట్ల దండకం, పచ్చి అబద్ధాలతోనే ముగిసిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర విమర్శించారు. తీవ్ర కరువుతో రైతులు ఇబ్బందులు పడుతున్నా వారి సమస్యలపై సీఎం గంటసేపు ప్రసంగంలో ఒక్క మాట కూడా చెప్పలేదన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై విమర్శలు చేయడం తప్ప సిద్దిపేటకు కొత్త నిధులు, హామీలు ప్రకటించలేదని పేర్కొన్నారు. ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని కూడా ప్రస్తావించలేదని, ప్రజాధనంతో నిర్వహించిన సభతో సిద్దిపేట, జిల్లా, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం కలగలేదని విమర్శించారు.

ఛార్జింగ్ స్టేషన్ పరిశీలించిన జితేష్ వి. పాటిల్

హైదరాబాద్, నవంబర్ 19

ఎన్టీఆర్ గార్డెన్ వద్ద ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్‌ను టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ, టీజీ రెడ్కో ఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఛార్జింగ్ చేసుకుంటున్న వినియోగదారులతో నేరుగా మాట్లాడి ఛార్జింగ్ సదుపాయాలు, స్టేషన్ పనితీరు, ఎదురవుతున్న సమస్యలు, సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. వినియోగదారుల సూచనలను పరిగణనలోకి తీసుకుని ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాల పనితీరును సమీక్షించారు.



కూకట్‌పల్లి ట్రక్ పార్కింగ్ భూమి వేలాన్ని రద్దు చేయాలి

హైదరాబాద్:నవంబర్19

కూకట్‌పల్లి ట్రక్ పార్కింగ్ భూమి అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వామపక్ష పార్టీలు నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సూర్యుడి చుట్టూ భూమి తిరిగినట్లు.. రేవంత్ ఎప్పుడూ భూముల చుట్టే తిరుగుతున్నాడు" అంటూ విమర్శించారు. ప్రభుత్వ భూములను వరుసగా అమ్ముతూ ప్రజా అవసరాలకు ఉపయోగపడే స్థలాలను కూడా వదలడం లేదని ఆరోపించారు. కూకట్‌పల్లి ట్రక్ పార్కింగ్ భూమి ప్రత్యేక ప్రజా అవసరం కోసం సేకరించిన భూమి అని, దానిని ప్రస్తుత అవసరాలకు విరుద్ధంగా విక్రయించడం సరికాదన్నారు. ట్రక్ పార్కింగ్ వల్ల వేలాది మంది కార్మికులకు ఉపాధి లభిస్తోందని, భూమిని విక్రయిస్తే వారి జీవనోపాధిపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.హెచ్‌సీయూ, ఉర్దూ యూనివర్సిటీ, అసైన్డ్, దేవాలయ, పర్యావరణ భూములను కూడా విక్రయిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. భూముల విక్రయాలపై ప్రభుత్వం దృష్టి పెట్టడం తప్ప, ప్రజా సంక్షేమం మరియు ఎన్నికల హామీల అమలుపై శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు.కూకట్‌పల్లి ట్రక్ పార్కింగ్ భూమి వేలాన్ని తక్షణమే రద్దు చేయాలని అఖిలపక్షం తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేలం రద్దు చేయకపోతే ఈ నెల 22, 23 తేదీల్లో జరిగే నిరాహార దీక్షల్లో బీఆర్ఎస్ పాల్గొంటుందని, 25న హెచ్ఎండీఏ ముట్టడిలోనూ భాగస్వామ్యం అవుతుందని తెలిపారు. సీపీఐ, సీపీఎం సహా అన్ని వామపక్షాలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని హరీశ్‌రావు ప్రకటించారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి పి.సత్యం, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, సీపీఐ నాయకులు, న్యూ డెమొక్రసీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా IPSని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సీఐ

వికారాబాద్, నవంబర్,19(సమయం న్యూస్)



బదిలీపై కరణ్‌కోట్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టేందుకు వచ్చిన ఇన్స్పెక్టర్ ఎన్..చంద్రశేఖర్ రెడ్డి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPSని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

- **మహిళల భద్రత కు అండగా "షీ" టీమ్**
- **పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు**
- **జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రో ఐపీఎస్,డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశానుసారం**

దోమ మండలం,నవంబర్19(సమయం న్యూస్)

మహిళల భద్రత కోసమే "షీ" టీమ్ నిరంతరం పనిచేస్తుందని పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు తెలిపారు.గురువారం దోమ పోలీస్ స్టేషన్ పరిధి లోని మోత్కూరు జెడ్పిహెచ్ఎస్ స్కూల్ లో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రో ఐపీఎస్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు హాస్టల్ విద్యార్థిని,విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పరిగి సబ్ డివిజన్ "షీ"టీమ్ ఇంచార్జ్ మాట్లాడుతూ... మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పరిచిన టోల్ ఫ్రీ నెంబర్లు 112, 181 ను సంప్రదించాలని అన్నారు. అదేవిదంగా మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అంతే కాకుండా మహిళలు బాలికలు టిసేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలన్నారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ బాలరాజు,ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని,విద్యార్థులు, "షీ" టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



సంగారెడ్డి విద్యుత్ కార్యాలయంలో ఈనెల 20న విద్యుత్ వినియోగదారుల ఫోరమ్ నిర్వహణ

సంగారెడ్డి సమయం న్యూస్;నవంబర్ 19:

జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని విద్యుత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఈనెల 20న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల ఫోరం సదస్సు నిర్వహించడం జరుగుతుందని ట్రాన్స్కో ఎస్సీ సుధీర్ కుమార్ గురువారం తెలిపారు. టి జి ఎస్ పి డి సి ఎల్ కార్యాలయంలో జరిగే ఈ సదస్సులో విద్యుత్ సరఫరాలో అంతరాయం తక్కువ వోల్టేజ్ మీటర్లు బిల్లులు సమస్యలు కొత్త సర్వీస్ లు తదితర అంశాలపై వినియోగదారులు తమ ఫిర్యాదులు చేసుకోవచ్చు అని తెలిపారు ఈ అవకాశాన్ని సమస్యలు ఉన్నవారు ఆధార్ కార్డు ,కరెంట్ బిల్లు వెంట తెచ్చుకొని అధికారులకు వారి సమస్యలు తెలపాలని తెలిపారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై శిక్షణ శిబిరం

- **అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల బీమా రక్షణ**

అలియాబాద్, సమయం



అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అలియాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం శిక్షణ శిబిరం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పథకం అమలు, లబ్ధిదారుల నమోదు ప్రక్రియపై అధికారులకు అవగాహన కల్పించారు.ఈ పథకం కింద బీమా పొందిన కుటుంబ యజమాని మరణిస్తే నామినీకి రూ.5 లక్షల బీమా పరిహారం అందజేస్తారు. ప్రతి కుటుంబం నుంచి సంపాదించే సభ్యుల్లో ఒక్కరికి మాత్రమే బీమా వర్తిస్తుంది. 18 నుంచి 59 ఏళ్ల వయస్సు ఉన్నవారు అర్హులని అధికారులు వివరించారు. ఆధార్ కార్డులోని పుట్టిన తేదీ లేదా వయస్సు ధ్రువీకరణ పత్రాల ఆధారంగా నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. అలియాబాద్ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రతి కేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌తో పాటు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి శిబిరానికి ఒక ఇన్‌చార్జిని, ఐదు కేంద్రాలకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించాలని తెలిపారు. బీమా పొందే వ్యక్తి ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా పేర్కొనవచ్చని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేస్తే బీమా మొత్తాన్ని ఏ నిష్పత్తిలో పంపిణీ చేయాలనే వివరాలను దరఖాస్తులో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి, నామినీల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయడంతో పాటు ఆన్‌లైన్, మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తు ఫారాలను పూర్తి చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు.పథకంపై ఇప్పటికే విస్తృత ప్రచారం చేపట్టినప్పటికీ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి సిబ్బంది సహకారంతో మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారులు సూచించారు. ప్రచార వాహనాలు, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా 20 వార్డుల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నీటి చుక్కను కాపాడుకుంటాం

- **మిర్జాపూర్ లో విద్యార్థుల జల ప్రతిజ్ఞ**

కోస్గి మండలం, నవంబర్,19(సమయం న్యూస్)



సకల జీవులకు ప్రాణాధారమైన ప్రతి నీటి చుక్కను వృధా చేయకుండా కాపాడుకుంటామని పడుకుంటామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో గురువారం ఎర్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావంతో నీటి కొరత అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్త్ క్లబ్ సమన్వయకర్త వార్ల మల్లేశం మాట్లాడుతూ నీరు లేకుంటే ఏ ప్రాణి కూడా మనుగడ కొనసాగించ లేదని భూమిపై నీటికి వర్షమే ఆధారమని కురిసిన ప్రతి నీటి చుక్కను ఇంకుడు గుంతల్లోకి చెరువుల్లోకి కుంటలలోకి మళ్లించి భూగర్భ జలాలు పెంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో నీటికొరత మరింత తీవ్రతరంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి నీటి బొట్టును విలువైనదిగా భావించాలని కుటుంబ సభ్యులలో తోటి విద్యార్థుల్లో అవగాహనా కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు సిద్రాములు ఉపాధ్యాయులు త్రిగుణ,భీమయ్య, మల్లయ్య రహమాత్ పాషా, పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు రాయపోల్ పాఠశాల విద్యార్థిని

రాయపోల్ నవంబర్ 19.(సమయం న్యూస్)



జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు సిద్ధిపేట జిల్లా రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సౌమ్య ఎంపికైందని ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు.పీఈడీ గోవర్ధన్ రెడ్డి లు గురువారం పేర్కొన్నారు.ఈ నెల 13 నుంచి 15 వరకు సంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్ లో జరిగిన అండర్ 14 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో తృతీయ స్థానం సాధించి, ఈ నెల 23 నుంచి 27 వరకు మహారాష్ట్ర, షిరిడీ లో జరిగే 70 వ ఏస్ జీఏఫ్ జాతీయ స్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలలో పాల్గొంటుందని వారు తెలిపారు. కాగా విద్యార్థిని జాతీయ స్థాయిలో వాలీబాల్ పోటీలకుఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రుల కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **వేతనాల పెంపు, పీఎఫ్, ఈఎస్ఐ అమలుకు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్**

హైదరాబాద్ సమయం న్యూస్ నవంబర్ 19:



ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ తదితర విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది .ఈ మేరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ, ఇతర నాయకులు అక్టోబర్ 28న సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు.కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయమైన వేతనాలు కల్పించాలని, చట్టప్రకారం పండుగ, జాతీయ సెలవులు అమలు చేయాలని, ప్రతి సంవత్సరం బోనస్ చెల్లించాలని, ప్రతి కార్మికుడికి రెండు జతల యూనిఫాంలు అందించాలని కోరారు. ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ మొత్తాలను కార్మికుల ఖాతాల్లో సక్రమంగా జమ చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ ఉద్యోగుల సొంతింటి కల నెరవేర్చేలా టీజీఈ హైట్స్

ఖమ్మం, నవంబర్ 19:

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పోలేపల్లిలో నిర్మిస్తున్న టీజీఈ హైట్స్ గేటెడ్ కమ్యూనిటీ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పరిశీలించారు. మౌలిక సదుపాయాలు, ఇతర వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్నేరు నది ఒడ్డున నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులో 8 బ్లాకులు, ఒక్కో బ్లాక్‌లో 9 అంతస్తులు, మొత్తం 576 ఫ్లాట్లు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు



ఇందిరమ్మ బీమా నమోదులో తప్పులకు తావివ్వొద్దు

ఆదిలాబాద్, నవంబర్ 19



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల నమోదులో ఎలాంటి తప్పులు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసిన తర్వాత ఎడిట్ ఆప్షన్ ఉండదని, పొరపాట్ల వల్ల భవిష్యత్తులో బీమా క్లెయిమ్‌లకు ఇబ్బందులు తలెత్తవచ్చని తెలిపారు. నెట్‌వర్క్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ముందుగా శిబిరాలు ప్రారంభించి, పెద్ద పంచాయతీలు, పట్టణ వార్డుల్లో అదనపు శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అర్హులైన 18-59 ఏళ్ల కుటుంబ ఆధారిత వ్యక్తులను గుర్తించి, ఇతర బీమా పథకాల వివరాలను పరిశీలించి నమోదు చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల నుంచి ఎలాంటి రుసుము వసూలు చేయరాదని స్పష్టం చేశారు

రేవంత్ సభతో సిద్ధిపేటకు ఒరిగిందేమీ లేదు

హైదరాబాద్, నవంబర్ 19:



సిద్ధిపేటలో సీఎం రేవంత్‌రెడ్డి సభ తిట్ల దండకం, పచ్చి అబద్ధాలతోనే ముగిసిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర విమర్శించారు. తీవ్ర కరువుతో రైతులు ఇబ్బందులు పడుతున్నా వారి సమస్యలపై సీఎం గంటసేపు ప్రసంగంలో ఒక్క మాట కూడా చెప్పలేదన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై విమర్శలు చేయడం తప్ప సిద్ధిపేటకు కొత్త నిధులు, హామీలు ప్రకటించలేదని పేర్కొన్నారు. ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని కూడా ప్రస్తావించలేదని, ప్రజాధనంతో నిర్వహించిన సభతో సిద్ధిపేట, జిల్లా, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం కలగలేదని విమర్శించారు.

నికోల్స్ శతకం.. కివీస్ ప్రతిఘటన



- 70/5 నుంచి 243/5కు చేరిన న్యూజిలాండ్
- ఫిలిప్స్ (94లి)తో అజేయంగా 173 పరుగుల భాగస్వామ్యం
- ఆరంభంలో చెలరేగిన బుమ్రాకు మూడు వికెట్లు
- చివరి సెషన్‌లో వికెట్ తీయలేకపోయిన భారత్

వెల్లింగ్టన్, నవంబర్ 19 (సమయం న్యూస్): బేసిన్ రిజర్వ్ వేదికగా భారత్‌తో ప్రారంభమైన తొలి టెస్టు మొదటి రోజు ఆటలో న్యూజిలాండ్ అద్భుతంగా పుంజుకుంది. ఆరంభంలో భారత పేసర్ల ధాటికి 70 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన ఆతిథ్య జట్టును హెన్రీ నికోల్స్ (113 నాటౌట్), గ్లెన్ ఫిలిప్స్ (94 నాటౌట్) ఆదుకున్నారు. వీరిద్దరూ నాలుగు గంటలకు పైగా క్రీజులో పాతుకుపోయి ఆరో వికెట్‌కు అజేయంగా 173 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 82 ఓవర్లలో 5 వికెట్లకు 243 పరుగులు చేసి పటిష్ఠ స్థితికి చేరుకుంది.

ఆరంభంలో బుమ్రా నిప్పులు.. టాప్ ఆర్డర్ కుదేలు

పచ్చికతో కూడిన పిచ్‌పై టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆ నిర్ణయాన్ని నిజం చేస్తూ స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తొలి ఓవర్లోనే కివీస్ కెప్టెన్ టామ్ లాథమ్ (0)ను బౌల్డ్ చేసి షాక్ ఇచ్చాడు. ఆ వెంటనే అన్షుల్ కాంబోజ్ బౌలింగ్‌లో డెవాన్ కాన్వే (4) వికెట్ కీపర్ రిషభ్ పంత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. కాసేపు ప్రతిఘటించిన రచిన్ రవీంద్ర (15)ను ఆకాశ్ దీప్ ఔట్ చేయగా, తన రెండో స్పెల్‌లో డారిల్ మిచెల్ (1)ను బుమ్రా పెవిలియన్‌కు పంపాడు. దీంతో తొలి సెషన్ ముగిసేసరికి కివీస్ 60/4తో కష్టాల్లో పడింది. భోజన విరామం తర్వాత టామ్ బ్లండెల్ (5)ను కూడా బుమ్రా ఔట్ చేయడంతో 70 పరుగుల వద్ద ఐదో వికెట్ కోల్పోయిన న్యూజిలాండ్ తక్కువ స్కోరుకే కుప్పకూలేలా కనిపించింది.

నికోల్స్ రికార్డు శతకం.. ఫిలిప్స్ మెరుపులు

కష్టాల్లో ఉన్న జట్టును నికోల్స్, ఫిలిప్స్ జోడీ తిరుగులేని పోరాట పటిమతో ఆదుకుంది. నికోల్స్ ఎంతో ఓపికగా ఆడుతూ 188 బంతుల్లో కెరీర్‌లో 12వ టెస్టు సెంచరీని పూర్తి చేశాడు. బేసిన్ రిజర్వ్ మైదానంలో ఆడిన 15 ఇన్నింగ్స్‌లలో అతనికిది ఐదో టెస్టు శతకం కావడం విశేషం. మొత్తం 221 బంతులు ఎదుర్కొన్న నికోల్స్ 14 ఫోర్లతో అజేయంగా నిలిచాడు. మరోవైపు ఫిలిప్స్ ఆరంభంలో టీవీ అంపైర్ నిర్ణయంతో ఓసారి తప్పించుకున్నప్పటికీ, ఆ తర్వాత తనదైన దూకుడుతో 73 బంతుల్లోనే అర్ధశతకం బాదాడు. ఇదే ఇన్నింగ్స్‌లో టెస్టుల్లో 1,000 పరుగుల మైలురాయిని దాటిన అతడు 182 బంతుల్లో 13 ఫోర్లతో 94 పరుగులు చేసి సెంచరీకి ఆరు పరుగుల దూరంలో నిలిచాడు.

రెండో కొత్త బంతిపైనే ఆశలు

బంతి పాతబడిన తర్వాత భారత బౌలర్ల పదును తగ్గింది. రెండో సెషన్‌లో ఒకే వికెట్ తీసిన భారత్, ఆఖరి సెషన్‌లో ఒక్క వికెట్ కూడా పడగొట్టలేకపోయింది. చివరి సెషన్‌లో కివీస్ బ్యాటర్లు వికెట్ కోల్పోకుండా 103 పరుగులు జోడించి టీమిండియాపై ఒత్తిడి పెంచారు. వ్యక్తిగత స్కోరు 102 వద్ద నికోల్స్ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను దేవదత్ పడిక్కల్, రిషభ్ పంత్ సమన్వయ లోపంతో నేలపాలు చేయడం భారత్‌కు భారంగా మారింది. శుభ్‌మన్ గిల్ బౌలర్లను మార్చి మార్చి ప్రయోగించినా ఫలితం లేకపోయింది. భారత బౌలర్లలో బుమ్రా (3/52) రాణించగా, కాంబోజ్ (1/57), ఆకాశ్ దీప్ (1/33) తలో వికెట్ తీశారు. ప్రసిద్ధ్ కృష్ణ (0/58), వాషింగ్టన్ సుందర్ (0/38) వికెట్ల ఖాతా తెరవలేకపోయారు. రెండో కొత్త బంతిని తీసుకుని కేవలం రెండు ఓవర్లు మాత్రమే వేసిన నేపథ్యంలో రెండో రోజు తొలి సెషన్ ఇరు జట్లకు అత్యంత కీలకం కానుంది. ఆట ముగిసిన అనంతరం నికోల్స్ మాట్లాడుతూ.. ఫిలిప్స్ క్రీజులోకి వచ్చి బౌలర్లపై ఎదురుదాడి చేయడం వల్లే తాను ఒత్తిడి లేకుండా ఆడగలిగానని, ఇద్దరూ అజేయంగా రోజును ముగించడం సంతోషంగా ఉందని తెలిపాడు.

సంక్షిప్త స్కోరు:

న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్: 82 ఓవర్లలో 243/5 (హెన్రీ నికోల్స్ 113 నాటౌట్, గ్లెన్ ఫిలిప్స్ 94 నాటౌట్, రచిన్ రవీంద్ర 15; జస్ప్రీత్ బుమ్రా 3/52, ఆకాశ్ దీప్ 1/33, అన్షుల్ కాంబోజ్ 1/57).

ఒలింపిక్ ఛాంపియన్‌కు రక్షిత షాక్!

- హాంకాంగ్ ఓపెన్‌లో చెన్ యుఫీని చిత్తు చేసిన భారత యువ షట్లర్

హాంకాంగ్, నవంబర్ 19 (సమయం న్యూస్) : భారత మహిళల బ్యాడ్మింటన్‌లో మరో సరికొత్త అధ్యాయం మొదలైంది. ప్రతిష్ఠాత్మక హాంకాంగ్ ఓపెన్ 2026 సూపర్ 500 టోర్నమెంట్‌లో 19 ఏళ్ల భారత యువ సంచలనం రక్షిత రామ్‌రాజ్ అద్భుతం చేసింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో మాజీ ఒలింపిక్ ఛాంపియన్, చైనా దిగ్గజ క్రీడాకారిణి చెన్ యుఫీని మట్టికరిపించి ప్రపంచ బ్యాడ్మింటన్ వర్గాలను విస్మయానికి గురిచేసింది. వరుస గేమ్‌ల్లో 21ఉ18, 24ఉ22 తేడాతో చిరస్మరణీయ విజయాన్ని అందుకున్న రక్షిత, తన కెరీర్‌లో తొలిసారి ఓ సూపర్ 500 టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్‌లోకి ఘనంగా ప్రవేశించింది. అనుభవజ్ఞురాలైన చైనా స్టార్‌ను ఓడించడం ద్వారా అంతర్జాతీయ వేదికపై తన సత్తాను చాటుకుంది. ప్రపంచ మేటి క్రీడాకారిణిగా పేరొందిన చెన్ యుఫీతో జరిగిన ఈ పోరులో రక్షిత ఎక్కడా తడబడలేదు. ప్రత్యర్థి స్థాయిని చూసి ఏమాత్రం ఒత్తిడికి లోనుకాకుండా, తొలి పాయింట్ నుంచే అద్భుతమైన ఆత్మవిశ్వాసంతో ఆటను ప్రారంభించింది. కోర్టు నలుమూలలా వేగంగా కదులుతూ తనదైన దూకుడును ప్రదర్శించింది. ముఖ్యంగా తెలివైన ఓవర్‌హెడ్ డిసెప్షన్ షాట్లు, పదునైన అటాకింగ్ స్ట్రోక్స్‌తో చైనా షట్లర్‌ను ఉక్కిరిబిక్కిరి చేసింది. ప్రత్యర్థికి ఏ దశలోనూ తేలిగ్గా పాయింట్లు దక్కకుండా కట్టడి చేస్తూ తొలి గేమ్‌ను 21ఉ18తో కైవసం చేసుకుంది.



తొలి గేమ్ కోల్పోవడంతో తేరుకున్న చెన్ యుఫీ రెండో గేమ్‌లో తీవ్ర ప్రతిఘటన చూపింది. ప్రతి పాయింట్ కోసం ఇరువురు షట్లర్లు హోరాహోరీగా తలపడటంతో మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. కీలక దశలో ఒత్తిడి పెరిగినప్పటికీ రక్షిత పట్టు వదలకుండా సంయమనంతో ఆడుతూ ప్రత్యర్థి వ్యూహాలను తిప్పికొట్టింది. చివరకు నరాలు తెగే ఉత్కంఠ నడుమ రెండో గేమ్‌ను 24ఉ22తో సొంతం చేసుకుని మ్యాచ్‌ను ముగించింది. అంతకుముందు తొలి రౌండ్‌లోనూ డెన్మార్క్‌కు చెందిన ప్రముఖ క్రీడాకారిణి మియా బ్లిచ్‌ఫెల్డ్‌ను ఇంటిముఖం పట్టించిన రక్షిత, వరుసగా రెండో మ్యాచ్‌లోనూ స్టార్ షట్లర్‌కు షాక్ ఇవ్వడం విశేషం. 2026 సీజన్ ఆరంభం నుంచే రక్షిత రామ్‌రాజ్ వరుస విజయాలతో విశేషంగా రాణిస్తోంది. ఇప్పటికే హనోయ్ ఇంటర్నేషనల్ ఛాలెంజ్, తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ ఛాలెంజ్ టైటిళ్లను గెలుచుకుని తన ప్రతిభను నిరూపించుకుంది. అంతేకాకుండా కొరియా మాస్టర్స్‌లో సెమీఫైనలిస్ట్‌గా నిలవడంతో పాటు వియత్నాం ఓపెన్‌లో మూడో స్థానం దక్కించుకుని నిలకడైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఆ విజయాల స్ఫూర్తితో ఇప్పుడు హాంకాంగ్ ఓపెన్ వంటి ప్రతిష్ఠాత్మక సూపర్ 500 టోర్నీలో క్వార్టర్ ఫైనల్‌కు చేరి కెరీర్‌లో మరో కీలక ముందడుగు వేసింది.

తన తదుపరి క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో థాయిలాండ్‌కు చెందిన స్టార్ షట్లర్ పార్న్‌పావీ చోచువాంగ్‌తో రక్షిత అమీతుమీ తేల్చుకోనుంది. ప్రస్తుతం ఉన్న అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ ఈ మ్యాచ్‌లోనూ గెలిస్తే సెమీఫైనల్ బెర్త్ ఖరారవుతుంది. చిన్న వయసులోనే ఒలింపిక్ ఛాంపియన్ వంటి దిగ్గజ ఆటగాళ్లను ఓడిస్తూ రక్షిత చూపుతున్న ప్రతిభ, పోరాట పటిమ భారత బ్యాడ్మింటన్ వర్గాల్లో సరికొత్త ఆశలను రేకెత్తిస్తున్నాయి. భవిష్యత్తులో భారత మహిళల బ్యాడ్మింటన్‌కు ఆమె మరో బలమైన ఆశాకిరణంగా నిలుస్తుందన్న విశ్వాసం క్రీడాభిమానుల్లో వ్యక్తమవుతోంది.

సిరాజ్‌ను తప్పించడం తప్పు కాదు: కోటక్

- పిచ్ పరిస్థితుల మేరకే తుది జట్టు కూర్పు
- సీమ్, స్వింగ్ కలయికకే ప్రాధాన్యం ఇచ్చాం
- లెఫ్ట్ హ్యాండర్ల కోసమే సుందర్‌కు అవకాశం
- తొలి రోజు ఆట తర్వాత అసిస్టెంట్ కోచ్ వివరణ

వెల్లింగ్టన్, నవంబర్ 19 (సమయం న్యూస్) : న్యూజిలాండ్‌తో బేసిన్ రిజర్వ్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టు తుది జట్టు నుంచి స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌ను తప్పించడంపై టీమిండియా అసిస్టెంట్ కోచ్ సితాన్షు కోటక్ స్పష్టతనిచ్చారు. సిరాజ్ ప్రపంచ స్థాయి బౌలర్ అయినప్పటికీ, కేవలం పిచ్ పరిస్థితులకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. ఇందులో ఎలాంటి తప్పిదం లేదని గట్టిగా సమర్థించుకున్నారు. తొలి రోజు ఆట ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన కోటక్.. పేసర్ల ఎంపిక, జట్టు కూర్పు వెనుక ఉన్న వ్యూహాలను వివరంగా వెల్లడించారు. అనుభవజ్ఞుడైన సిరాజ్‌ను ఈ మ్యాచ్‌లో పక్కనపెట్టడం ఎంతమాత్రం పొరపాటు కాదని కోటక్ తేల్చిచెప్పారు. “నా దృష్టిలో ఇది



ఏమాత్రం తప్పుడు నిర్ణయం కాదు. జట్టు యాజమాన్యం పిచ్ స్వభావం, ప్రత్యర్థి బలాబలాలను క్షుణ్ణంగా అంచనా వేసి అత్యుత్తమ ప్లేయింగ్ ఎలెవన్‌ను బరిలోకి దించింది. ఇటీవల సిరాజ్ శ్రీలంకలో ఆడిన పరిస్థితులు వేరు, ఇక్కడి పరిస్థితులు వేరు. సిరాజ్‌కు ఎలాంటి సమస్యా లేదు. ఇది పూర్తిగా పరిస్థితుల ఆధారంగా తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయం మాత్రమే” అని ఆయన పేర్కొన్నారు. బేసిన్ రిజర్వ్ పిచ్‌పై దట్టమైన గడ్డి ఉన్న నేపథ్యంలో వేగం, సీమ్, స్వింగ్ రాబట్టగల కాంబినేషన్‌కు ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. ఇద్దరు సీమ్ బౌలర్లు, ఇద్దరు స్వింగ్ బౌలర్లు అవసరమనే ఉద్దేశంతోనే ఈ పేస్ దాడిని ఎంచుకున్నామని చెప్పారు. కేవలం తొలి రోజు మాత్రమే కాకుండా, ఐదు రోజుల ఆటను దృష్టిలో పెట్టుకుని బౌలర్లను ఎంపిక చేసినట్లు కోటక్ వివరించారు.

సుందర్ ఎంపికకు కారణమిదే

తొలి రోజు ఆటలో యువ పేసర్ అన్షుల్ కాంబోజ్ బౌలింగ్ వేగం తగ్గడంపై ఎదురైన ప్రశ్నకు కోటక్ స్పందిస్తూ అతడిని వెనకేసుకొచ్చారు. మూడో స్పెల్‌లో కాస్త వేగం తగ్గినప్పటికీ, ఆరంభంలో కాంబోజ్ మంచి వేగంతోనే బౌలింగ్ చేశాడని సమర్థించారు. పిచ్‌పై గడ్డి ఉన్నప్పుడు బంతి నెమ్మదిగా వెళ్తే బ్యాటర్లకు షాట్లు ఆడేందుకు తగిన సమయం దొరుకుతుందని, అందుకే వేగం అత్యంత కీలకమని విశ్లేషించారు. మరోవైపు రవీంద్ర జడేజాను కాదని వాషింగ్టన్ సుందర్‌ను ఏకైక స్పిన్నర్‌గా ఎంపిక చేయడంపైనా ఆయన స్పష్టతనిచ్చారు. న్యూజిలాండ్ టాప్ ఆర్డర్‌లో నలుగురు ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉన్నందునే ఆఫ్ స్పిన్నర్ అయిన సుందర్‌కు తుది జట్టులో ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆరంభంలో మెరుగైన ఫలితం దక్కింది. పేసర్ల ధాటికి న్యూజిలాండ్ 70 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే ఆ తర్వాత నికోల్స్, ఫిలిప్స్ జోడీని విడదీయడంలో భారత బౌలర్లు విఫలమయ్యారు. వీరిద్దరూ క్రీజులో పాతుకుపోయి పోరాడటంతో కివీస్ తిరిగి పుంజుకుని తొలి రోజు ఆట ముగిసే సమయానికి 82 ఓవర్లలో 5 వికెట్లకు 243 పరుగులు చేసింది. ఈ నేపథ్యంలో తుది జట్టు ఎంపికపై తలెత్తిన సందేహాలకు కోటక్ తన వివరణ ద్వారా స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశారు.



యోగ్‌రాజ్ వద్ద అనయ బంగర్ శిక్షణ

న్యూఢిల్లీ, నవంబర్ 19 (సమయం న్యూస్) : భారత మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ కుమార్తె అనయ బంగర్ క్రికెట్ మైదానంలోకి రీఎంట్రీ ఇచ్చేందుకు సన్నాహాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ప్రముఖ కోచ్, మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ వద్ద ప్రత్యేక శిక్షణ ప్రారంభించింది. ఆయన పర్యవేక్షణలో నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్న ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పంచుకుంది. అనయ బ్యాటింగ్ శైలిపై సంతృప్తి వ్యక్తం చేసిన యోగ్‌రాజ్.. ఆమె ‘బ్యాట్ ఫ్లో’ చాలా బాగుందని ప్రశంసిస్తూ, ఆటలో మరిన్ని మెలకువలు నేర్చుకోవాలని ప్రోత్సహించాడు. యువరాజ్ సహా ఎందరో ప్రతిభావంతులను తీర్చిదిద్దిన యోగ్‌రాజ్ వద్ద శిక్షణ తీసుకోవడం తన ఆటకు ఎంతో మేలు చేస్తుందని అనయ పేర్కొంది.

లింగ మార్పిడి చేసుకున్న క్రీడాకారులకు సంబంధించి క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) రూపొందించిన నూతన నిబంధనల ప్రకారం.. ఉన్నత స్థాయి (ఎలైట్) క్రికెట్ ఆడేందుకు అనయకు ఇప్పటికే అధికారిక అనుమతి లభించింది. క్రికెట్ ఆస్ట్రేలియా తరహాలోనే బీసీసీఐ కూడా మహిళల క్రికెట్‌లో ట్రాన్స్‌జెండర్ క్రీడాకారులకు అవకాశాలు కల్పించేలా మార్గదర్శకాలు రూపొందిస్తే బాగుంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. గతంలో పురుషుడిగా భారత దేశవాళీ క్రికెట్ ఆడిన అనయ, లింగ మార్పిడి చికిత్సతో మహిళగా మారింది. క్రికెట్ ఆస్ట్రేలియా నిర్ణయంపై దక్షిణాఫ్రికా క్రీడాకారిణి మారిజానే కాప్ వంటి కొందరు చేసిన విమర్శలకు శాస్త్రీయ ఆధారాలతో ఆమె సమాధానమిచ్చింది. హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ (హెచ్ఆర్‌టీ) తర్వాత మాంచెస్టర్ యూనివర్సిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ నిర్వహించిన పరీక్షల్లో తన శారీరక సామర్థ్యాలు సాధారణ మహిళా అథ్లెట్లకు సమానంగా ఉన్నాయని తేలినట్లు అనయ స్పష్టం చేసింది.



భారీ స్కోర్లతోనే ఆర్యవీర్‌కు గౌరవం

ఇంటిపేరు విమర్శలకు ఆటతోనే జవాబిచ్చాడు

అండర్-19 ఆసియా కప్‌లో 361 పరుగులతో సత్తా

మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ హర్షం

న్యూఢిల్లీ, నవంబర్ 19 (సమయం న్యూస్) : ప్రముఖుల సంతానం అనే కారణంతో ఎదురయ్యే విమర్శలను ఎవరూ ఆపలేరని, మైదానంలో భారీ పరుగులు సాధించడం ద్వారానే తన కుమారుడు ఆర్యవీర్ క్రికెట్ ప్రపంచంలో తగిన గౌరవాన్ని సంపాదించుకున్నాడని భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. ఇటీవల ఒమన్‌లో జరిగిన ఏసీసీ పురుషుల అండర్ఉ19 ఆసియా కప్‌ను భారత్ కైవసం చేసుకోవడంలో ఆర్యవీర్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో సెహ్వాగ్ మాట్లాడుతూ.. పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో ఆర్యవీర్ రాణించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపాడు. క్రికెట్‌లో గౌరవం దక్కాలంటే పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడాల్సిందేనని ఎప్పుడూ చెప్పేవాడినని, ఈ టోర్నీలో ఆర్యవీర్ అదే చేసి చూపించాడని పేర్కొన్నాడు. ఇంటిపేరు చూసి విమర్శించే వారికి ఆటతీరుతోనే సమాధానం చెప్పాలని, భవిష్యత్తులోనూ అతడు దేశ ప్రజల ప్రేమాభిమానాలను పొందుతాడని ఆశాభావం వ్యక్తం చేశాడు.

ఈ టోర్నమెంట్‌లో ఆర్యవీర్ సెహ్వాగ్ 5 మ్యాచ్‌లలో 90.25 సగటుతో ఒక సెంచరీ, మూడు అర్ధశతకాలతో కలిపి మొత్తం 361 పరుగులు సాధించాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచి ‘ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్’ అవార్డును సొంతం చేసుకున్నాడు. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో పాకిస్థాన్ నిర్దేశించిన 338 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ ఒక వికెట్ తేడాతో చివరి బంతికి ఛేదించి, రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి అండర్ఉ19 ఆసియా కప్ టైటిల్‌ను ముద్దాడింది. ఈ కీలక పోరులో ఆర్యవీర్ 58 పరుగుల బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయానికి బలమైన పునాది వేశాడు.



నవంబర్ 27న శర్వానంద్ 'భోగి'

ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా స్థాయిలో విడుదల
1960ల నేపథ్యంలో 'గంగ'గా పవర్‌ఫుల్ పాత్ర
సంపత్ నంది దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ డ్రామా



హైదరాబాద్, నవంబర్ 19 (సమయం న్యూస్): శర్వానంద్ కథానాయకుడిగా, సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'భోగి' విడుదల తేదీ ఖరారైంది. ఈ చిత్రాన్ని నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు నిర్మాణ సంస్థ శ్రీ సత్యసాయి ఆర్ట్స్ గురువారం అధికారికంగా ప్రకటించింది. వాస్తవానికి నవంబర్ 12నే సినిమాను విడుదల చేయాలని భావించినా, అనివార్య కారణాలు, నిర్మాణ పనుల్లో జాప్యం వల్ల వాయిదా పడింది. వెండితెరపై అద్భుతమైన యాక్షన్, భావోద్వేగాలను అందించేందుకు నిబద్ధతతో రూపొందించామని, ప్రేక్షకుల నిరీక్షణకు తగినట్లుగా సినిమా ఉంటుందని చిత్రబృందం తెలిపింది.

1960ల ప్రారంభ కాలం నాటి నేపథ్యంలో తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లోని ఓ కల్పిత గ్రామం ఆధారంగా ఈ హైఓల్టేజ్ యాక్షన్ డ్రామాను రూపొందిస్తున్నారు. ఇందులో శర్వానంద్ 'గంగ' అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తుండగా, అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా కనిపించనున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం, కిశోర్ కుమార్ అరోకియా సినిమాటోగ్రఫీ, కిరణ్ కుమార్ మన్నె ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు.

టాలీవుడ్‌కు దూరం కాలేదు: శ్రీలీల



హైదరాబాద్, నవంబర్ 19 (సమయం న్యూస్) : తెలుగు చిత్ర పరిశ్రమకు తాను దూరం కాలేదని, చదువు కారణంగానే కొత్త సినిమాలు అంగీకరించలేకపోయానని నటి శ్రీలీల స్పష్టం చేసింది. హైదరాబాద్‌లో జరిగిన 'ఓం' (ఓ.ఎం: ఆపరేషన్ మోల్) చిత్ర ప్రీరిలీజ్ వేడుకలో పాల్గొన్న ఆమె, కొంతకాలంగా తెలుగు సినిమాల్లో కనిపించకపోవడంపై జరుగుతున్న ప్రచారానికి తెరదించింది. ఎంబీబీఎస్ పూర్తి చేసిన తర్వాత నిబంధనల ప్రకారం రెండేళ్ల పాటు మెడికల్ ఇంటర్న్‌షిప్ చేయాల్సి వచ్చిందని తెలిపింది. ముంబైలోని డీవై పాటిల్ యూనివర్సిటీలో ప్రత్యక్షంగా హాజరుకావడం తప్పనిసరి కావడంతో షూటింగ్‌లకు సమయం కేటాయించలేకపోయానని, ఆ సమయంలో కేవలం 'ఓం' చిత్రానికి మాత్రమే సంతకం చేశానని వివరించింది. మెడిసిన్ తప్ప టాలీవుడ్‌కు దూరంగా ఉండటానికి మరే కారణం లేదని తేల్చిచెప్పింది. తన కెరీర్ గురించి శ్రీలీల మాట్లాడుతూ.. "చాలా చిన్న వయసులో నటిగా ప్రయాణం మొదలుపెట్టాను. తొలిరోజుల్లో సినిమాల ఎంపికలో నాకు పెద్దగా స్వేచ్ఛ ఉండేది కాదు. వచ్చిన అవకాశాలను అంగీకరిస్తూ ముందుకు వెళ్లాను. కొన్ని చిత్రాల తర్వాత తప్పులు ఎక్కడ జరుగుతున్నాయో అర్థమైంది. ఇప్పుడు సినిమాల ఎంపికలో పరిణతి వచ్చింది" అని పేర్కొంది. ధనుష్ కథానాయకుడిగా నటించిన 'ఓం' చిత్రం నవంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెడికల్ బాధ్యతలు పూర్తి కావడంతో త్వరలోనే మరిన్ని తెలుగు ప్రాజెక్టులతో శ్రీలీల సందడి చేయనుంది.

అనిరుధ్–కావ్య పెళ్లి ఫొటోలు వైరల్

గ్రీస్‌లో వైభవంగా జరిగిన వివాహ వేడుక

చెన్నై, నవంబర్ 19 (సమయం న్యూస్) : సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్, ప్రముఖ వ్యాపారవేత్త కావ్యా మారన్ వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఇటీవల గ్రీస్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో వీరి వివాహం శాస్త్రోక్తంగా, వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సూపర్ స్టార్ రజనీకాంత్, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. తాజాగా అనిరుధ్ తన పెళ్లికి సంబంధించిన సరికొత్త ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఒక ఫొటోలో అనిరుధ్ కావ్యను ఆత్మీయంగా ఆలింగనం చేసుకోగా, మరో ఫొటోలో ఆమె కోసం స్వయంగా మైక్ పట్టుకుని పాట పాడుతూ కనిపించారు. ఇంకో ఫొటోలో నూతన దంపతులు చేతిలో చేయి వేసి ర్యాంప్ వాక్ చేస్తూ సందడి చేశారు. ఈ ఫొటోలు వైరల్ కావడంతో "క్యూట్ కపుల్" అంటూ అభిమానులు, నెటిజన్లు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. నవంబర్ 21న చెన్నైలో వీరి వివాహ రిసెప్షన్‌ను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకకు సినీ, రాజకీయ, వ్యాపార రంగాల ప్రముఖులు భారీగా హాజరుకానున్నారు.

చిరంజీవి ఇంట్లో తిన్నా: నాజర్

చెన్నై, నవంబర్ 19 (సమయం న్యూస్) : సినీ పరిశ్రమలో నిలదొక్కుకునే క్రమంలో తాను ఎన్నో ఆకలి రోజులను చూశానని, ఆ క్లిష్ట సమయంలో మెగాస్టార్ చిరంజీవి కుటుంబం అందించిన సాయం వెలకట్టలేనిదని సీనియర్ నటుడు నాజర్ భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. అవకాశాల కోసం చెన్నైలో తిరుగుతున్న రోజుల్లో భోజనానికి కూడా ఇబ్బంది పడిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. అలాంటి సమయాల్లో తన స్నేహితుడి ద్వారా చిరంజీవి అర్ధాంగి సురేఖను సంప్రదించి, భోజనం ఉందని తెలియగానే వారి ఇంటికి వెళ్లి తిని వచ్చేవాడినని చెప్పారు. అప్పట్లో వరుస షూటింగ్‌లతో బిజీగా ఉండే చిరంజీవికి తాను వచ్చి భోజనం చేసిన విషయం ఒక్కోసారి తెలిసేది కూడా కాదని వివరించారు.

తనలోని ప్రతిభను గుర్తించి తండ్రే నటన వైపు ప్రోత్సహించారని నాజర్ తెలిపారు. చెన్నైలో ఓ చిన్న ఉద్యోగం చేస్తూ, యాక్టింగ్ స్కూల్ ఫీజు కోసం ఆఫీసు తర్వాత అదనపు పనులు చేసి డబ్బు ఆదా చేసుకున్నానని, నటుడిగా నిలదొక్కుకోవడానికి దాదాపు 15 ఏళ్లు పట్టిందని చెప్పారు. వెంకటేశ్ హీరోగా వచ్చిన 'చంటి'తో తెలుగులో అరంగేట్రం చేశానని, అప్పుడు తనకు తెలుగు అస్సలు రాకపోయినా స్టార్ హీరో అయి ఉండి కూడా



వెంకటేశ్ ఎంతో ఓపికగా ప్రతి డైలాగ్‌ను, పాత్ర స్వభావాన్ని వివరించి ప్రోత్సహించారని గుర్తుచేసుకున్నారు. కష్టకాలంలో చిరంజీవి, సురేఖ చూపిన దాతృత్వం, వెంకటేశ్ సహకారాన్ని ఎప్పటికీ మరువలేనని, ఎలాంటి గుర్తింపు ఆశించకుండా నిస్వార్థంగా చేసే సాయమే అత్యంత గొప్పదని నాజర్ పేర్కొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్లపై ఆర్డీఓ, కలెక్టర్‌కు ఫిర్యాదు

కరీంనగర్, నవంబర్ 20 (సమయం న్యూస్) : భూ వివాదంలో తమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ కరీంనగర్ జిల్లాకు చెందిన మద్ది మాధవి అనే బాధితురాలు రెవెన్యూ ఉన్నతాధికారులను ఆశ్రయించారు. తమ కుటుంబానికి సంబంధించిన భూమి విషయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయని, తమకు రావాల్సిన భూమిపై హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు నవంబర్ 19న కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)కి బాధితురాలు లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లకు కూడా ఫిర్యాదు చేసినట్లు ఆమె వెల్లడించారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. మానకొండూర్ మండలం చెంచర్ల గ్రామ శివారులోని సర్వే నంబర్ 568/ఎ/2లో ఉన్న భూమికి సంబంధించి కుటుంబ సభ్యుల మధ్య హక్కుల వివాదం నెలకొంది. గతంలో తమ కుటుంబ పెద్దలు కొనుగోలు చేసిన భూమికి సంబంధించి హక్కులు, రిజిస్ట్రేషన్ల విషయంలో సమస్యలు తలెత్తాయని బాధితురాలు ఆరోపించారు. తమకు తెలియకుండా కొందరు వ్యక్తులు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని, భూమిపై తమకు రావాల్సిన చట్టబద్ధమైన హక్కులను విస్మరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో జరిగిన లావాదేవీలు, భూమి రిజిస్ట్రేషన్లు, పట్టాదారు హక్కులపై సమగ్ర విచారణ జరపాలని, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన రిజిస్ట్రేషన్లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. పలుమార్లు సమస్యను పరిష్కరించుకోవడానికి ప్రయత్నించినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేసిన బాధితురాలు, రెవెన్యూ అధికారులు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



PRINTED AND PUBLIAHED BY **MOHAMMED MURTHUZA,** 1-2-524/3/B, ROOM NO. 110, 1ST FLOOR, SAGAR VIEW COMPLEX, DOMALGUDA, HYDERABAD, TELANGANA - 500080, ON BEHALF OF MOHAMMED MURTHUZA, EDITED BY MOHAMMED MURTHUZA, PRINTED BY JAKKULA NARENDER, AT VISION ANDHRA, 2-1-340/A/4, NEAR FEVER HOSPITAL, O.U.ROAD, NALLAKUNTA, HYDERABAD, TELANGANA - 500044. **PRGI NUMBER APTEL/2006/18267.** PHONE:**7036644111, 9490140565**